


## కేటీఆర్‌పై ఫిర్యాదు

సీపీని కలిసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

2లో



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 7, మే 2026 | 16 పేజీలు

ఇటు రైతు మేళా.. X అటు రైతు సంగ్రామ సభ..





# రైతులకు ఒరిగింది శూన్యం...

2లో

- నాయిని తిట్ల పురాణం...
- కేటీఆర్‌పై సిపికి ఫిర్యాదులు..
- ప్రభుత్వంపై విరుచుకుపడ్డ కేటీఆర్....
- కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ నేతల హంగామా...

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమము రైతు మేళా మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో ప్రారంభిం చిన సంగతి తెలిసిందే.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి చివరి రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.. రైతు మేళా ద్వారా రైతులకు అండగా ప్రభుత్వం ఉందని చెప్పే ప్రయత్నం చేస్తున్నా రు.. అదే సమయంలో బీ ఆర్ ఎస్ నేతల బుధవారం రైతు సంగ్రామ సభ నిర్వహించి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ సభ నిర్వహించి రైతులను అయోమయంకు గురి చేశారు.

## కలెక్టర్ ఆదేశాలు

# భేఖాతర్

- ఏప్రిల్ 18న వచ్చిన సర్క్యులర్ పాటించని అధికారులు
- చెక్‌పోస్టుల ఏర్పాటు ఎప్పుడు..?
- అక్రమ ఇసుక దాందాకు సహకరించే అధికారులేవరు..?
- అక్రమ ఇసుక దందాను అడ్డుకునే నాదుడే లేడా

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను సైతం లెక్కచేయకుండా జిల్లాలోని ఆయా మండలాల అధికారులు పెద్దఎత్తున ముడుపులు అందుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష గత నెల ఏప్రిల్ 18న జిల్లాలోని ఆయా మండలాల తహశీల్దార్లకు, పోలీస్ అధికారులకు అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయడానికి పలు ఆదేశాలు జారీ చేయగా అవేమి పట్టించుకోకుండా సదరు మండలాల అధికారులు తమ ఇష్టాను రీతిలో వ్యవహరిస్తూ తాము ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.



2లో

## అకాల వర్షంతో

# రైతన్న విలవిల..

- మార్కెట్‌లో తడిసిన ధాన్యం రాశులు
- కొనుగోలు, రవాణాజాప్యంతో రైతులగుండెల్లో మంట



2లో

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : అకాలవర్షం జనగామ జిల్లా రైతన్నను మరోసారి నట్టేట ముంచింది. కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో రోజులతరబడి పేరుకుపోయిన ధాన్యంరాశులు భారీవర్షానికి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. లారీల్లోకి ఎక్కించాల్సిన ధాన్యం మూటలు కూడా నీటిలో నానిపోవడంతో రైతులకష్టం కళ్లముందే కరిగిపోతోంది. పొలంనుంచి ధాన్యాన్ని తీసుకొచ్చి రోజులతరబడి మార్కెట్, కొనుగోలు యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్న రైతులకు అకాలవాన రూపంలో మరో గట్టిదెబ్బ తగిలింది.

# కలెక్టర్ ఆదేశాలు భేఖాతర్

## ఏప్రిల్ 18న వచ్చిన సర్క్యులర్ పాటించని అధికారులు

## చెక్‌పోస్టుల ఏర్పాటు ఎప్పుడు..?

## అక్రమ ఇసుక దాందాకు సహకరించే అధికారులేవరు..?

## అక్రమ ఇసుక దందాను అడ్డుకునే నాదుడే లేడా

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను సైతం లెక్కచేయకుండా జిల్లాలోని ఆయా మండలాల అధికారులు పెద్దఎత్తున ముడుపులు అందుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష గత నెల ఏప్రిల్ 18న జిల్లాలోని ఆయా మండలాల తహశీల్దార్లకు, పోలీస్ అధికారులకు అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయడానికి పలు ఆదేశాలు జారీ చేయగా అవేమి పట్టించుకోకుండా సదరు మండలాల అధికారులు తమ ఇష్టాను రీతిలో వ్యవహరిస్తూ తాము ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

### -జిల్లా కలెక్టర్ ఆదేశాల భేఖాతార్:

సాక్షాత్తు జిల్లా కలెక్టర్ అక్రమ ఇసుక రవాణా జరిగే ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆయా మండలాలు నర్సింహులపేట, చిన్నగూడురు, తొర్రూరు, దంతాలపల్లి, మరిపెడ, నెల్లికుదురు మండలాల అధికారులకు ఏప్రిల్ 18న ఆదేశాలు జారీ చేసినా ఏ ఒక్క అధికారి వాటిని పాటించక పోవడం విస్మయానికి గురిచేస్తుంది. రాత్రి సమయాల్లో తహశీల్దార్లు, ఎస్‌హెచ్‌వోలు, గ్రామ కార్యదర్శితో కలసి బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖిలు చేయాల్సిన నిబందనలు ఉన్నా ఏ ఒక్క రోజు తనిఖీలు చేయకపోవడం వెనుక అంతరాయం ఏంటని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అంతటా కనీసం ఒక్క చెక్‌పోస్టు కూడా లేకపోవడంతో



అక్రమ ఇసుక రావాణాదారులు తమ ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రస్తుత సమాజంలో పేదవారు ఇల్లు కట్టుకోవడానికి ఇసుకను కొనే పరిస్థితి ఏర్పడిందని అక్రమ ఇసుక రవాణాతో సామాన్యులను దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా దారులు ప్రతి నెల సంబందిత మండల అధికారికి మాముళ్లు ఇవ్వగా ఇటీవల కొందరు అధికారులు బదిలీ అవడంతో మరల మామూళ్లు ఇవ్వాల్సి వస్తుందని అక్రమ ఇసుకరవాణాదారులు నిట్టూరుస్తున్నట్లు సమాచారం. మరల మామూళ్లు ఇవ్వకపోతే ట్రాక్టర్లు రోడ్డు ఎక్కే పరిస్థితి ఉండదని వారు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అక్రమ ఇసుక రవాణా దారులు గత రెండు,మూడు నెలల నుండి జిల్లాలో యదేచ్ఛగా ఇసుక దందా జరుగుతుంటే ఏ ఒక్క అధికారి మాట్లాడకపోవడం గమనార్హం. జిల్లాలో ఇంతా జరుగుతున్నా సంబందిత జిల్లా అధికారులు సైతం నోరుమెదపకపోవడం వెనుక మతలాబు ఎంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షనమే ఇసుక ర్యాంపులను తొలగించి ప్రధాన రహదారిపై చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు ఒరిగింది శూన్యం...

## అటు రైతు సంగ్రామ సభ.. ఇటు రైతు మేళా..

## నాయిని తిట్ల పురాణం...

## కేటిఆర్‌పై సిపికి ఫిర్యాదులు..

## ప్రభుత్వంపై విరుచుకుపడ్డ కేటిఆర్....

## కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ నేతల హంగామా...

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమము రైతు మేళా మంగళ వారం హన్మకొండ జిల్లా కేంద్రం లో ప్రారంభించిన సంగతి తెలిసిందే.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి చివరి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన నున్నారు.. రైతు మేళా ద్వారా రైతులకు అండగా ప్రభుత్వం ఉందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.. అదే సమయంలో బీ ఆర్ ఎస్ నేతల బుధవారం రైతు సంగ్రామ సభ నిర్వహించి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ సభ నిర్వహించి రైతులను అయోమయం కు గురి చేశారు. హన్మకొండ నగరం చిన్న పట్టణం ఒక పక్క రైతు మేళా మరో పక్క రైతు సంగ్రామ సభ నిర్వహించి సామాన్య ప్రజలకు ఇరువురు పలచన పడ్డారు.. కే టి ఆర్ మాట్లాడిన తీరు పై హన్మకొండ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ఏకంగా బుధవారం ప్రెస్ మీట్ పెట్టీ ఈవిధంగా మాట్లాడినారు.. స్టువర్ట్ పురం దొంగలు ముఠా మీది.. నీకు నీ తొట్టి గ్యాంగ్ కు నా సవాల్.. నీకు దమ్ముంటే హనుమ కొండ చౌరస్తాలో చర్చిద్దాం రా... అభివృద్ధి పై చర్చకు సిద్ధమా..! మాట్లాడే భాష జాగ్రత్త..నీకంటే ఎక్కువ మాట్లాడగలం.. తిట్లలో మేం డాక్టరేట్ చేశాం.. నువ్వు షాఫ్ట్ వేర్...మేము హార్డ్ వేర్ బిడ్డా జాగ్రత్త..ఇలా ఏక పదజాలం తో ప్రెస్ మీట్ లో మాట్లాడారు.. కే టి ఆర్ మాట్లాడుతూ.. రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ నయవంచనకు పాల్పడిందని,రైతులు పండించిన పంటలను కొంటారా లేదా 70 లక్షల తెలంగాణ రైతన్నల చేతిలో తన్నులు తింటారా అని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రైతన్నల పంటలను కొనకుంటే గ్రామ గ్రామాన తెలంగాణ రైతన్నలు నాగళ్లను మడత పెట్టి మరీ సరిహద్దుల వరకు ఉరికిస్తారని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ రైతన్నల చైతన్యాన్ని తక్కువ అంచనా వేయొద్దని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణలో రైతన్నల పంటలు అన్ని చివరి గింజ దాకా కొనేదాకా కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేదే లేదని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇచ్చి సరిగ్గా నాలుగు సంవత్సరాలైనా ఒక్క హామీని నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ వరంగల్ లో ఏర్పాటు చేసిన రైతు సంగ్రామ సదస్సు సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తున్న తీరుపైన విరుచుకుపడ్డారు.రైతన్నలు ఆందోళన చెందవద్దని, ఆత్మహత్యల గురించి ఆలోచించవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అవసరమైతే కాలర్ పట్టుకొని కాంగ్రెస్ పార్టీని నిలదీద్దామని, గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను తన్ని తరిముదాము, కానీ ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కేవలం కొన్న పంటలకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందన్న ఏకైక ఉద్దేశంతోనే రాష్ట్రంలోని రైతన్నలను మోసం చేస్తున్నదని కేటీఆర్ అన్నారు.రేవంత్ రెడ్డికి సిగ్గు, శరం ఉంటే రైతన్నల కష్టాలను పట్టించుకోవాలని, లేకుంటే తెలంగాణ




రైతన్నలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తన్ని తరిముతామని హెచ్చరించారు. గత 48 గంటల్లో దాదాపు ఎనిమిది మంది రైతన్నలు రాష్ట్రంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే దీనికి కారణమన్నారు.రైతన్నలు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని చేతగాని దద్దమ్మ దగుల్బాజీ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నర సంవత్సరాల్లో రైతన్నలను నిండా ముంచుతున్న కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల క్రితం రాహుల్ గాంధీని తెచ్చి రైతు డిక్లరేషన్ పేరిట అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులతో ఓట్లు వేయించుకున్నదని మండిపడ్డారు. రాహుల్ గాంధీ రైతు హామీలు ఇచ్చి డిక్లరేషన్ పేరిట ఓట్లు దోచుకొని ఢిల్లీకి పారిపోయారని, తెలంగాణ రైతన్నలు ఆత్మహత్యల పాలవుతుంటే, అవస్థల కు గురవుతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు.రైతు భరోసా, రైతు రుణమాఫీ, పంటలకు బోనస్, పంటల కొనుగోళ్లు, యూరియా సరఫరా, కరెంటు కోతలు ఇలా రాష్ట్ర రైతాంగం పూర్తి సంక్షోభం దిశగా పోతున్నదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మేల్కొని రైతన్నల కష్టాల పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతన్నలు ఇంత అవస్థలు పడుతుంటే సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీ రైతు వారోత్సవాలు, రైతు మేళాల పేరిట టైం పాస్ చేస్తున్నదన్నారు. ఎన్నికల ముందు 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి చివరికి 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే చేసి రైతులను మోసం చేయడంతో అనేకమంది రైతన్నలు అప్పుల పాలయ్యారన్నారు. రైతులను రెచ్చగొట్టి బ్యాంకుల నుంచి రెండు లక్షల రుణాలు తెచ్చుకోవాలి, మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. ఇలా ఒకరినొకరు తిట్ల పురాణం తప్ప రైతులకు ఒరిగింది ఏమి లేదని రైతుల బాధ..






# అకాల వర్షంతో రైతన్న విలవిల..

## - మార్కెట్‌లో తడిసిన ధాన్యం రాశులు

## - కొనుగోలు, రవాణాజాప్యంతో రైతులగుండెల్లో మంట

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** అకాలవర్షం జనగామ జిల్లా రైతన్నను మరోసారి నట్టేట ముంచింది. కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో రోజులతరబడి పేరుకుపోయిన ధాన్యంరాశులు భారీవర్షానికి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. లారీల్లోకి ఎక్కించాల్సిన ధాన్యం మూటలు కూడా నీటిలో నానిపోవడంతో రైతులకష్టం కళ్లముందే కరిగిపోతోంది. పొలంనుంచి ధాన్యాన్ని తీసుకొచ్చి రోజులతరబడి మార్కెట్, కొనుగోలు యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్న రైతులకు అకాలవాన రూపంలో మరో గట్టిదెబ్బ తగిలింది. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటం, లారీల కొరత తీవ్రంగా ఉండటంతో ధాన్యంమిల్లులకు తరలింపులో భారీ జాప్యం ఏర్పడిందని రైతులు మండిపడుతున్నారు.జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్‌లో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఎక్కడచూసినా తడిసిన ధాన్యంరాశులు, నీటిలో నానిన మూటలే కనిపిస్తున్నాయి. సరైన టార్పాలిన్ కవర్లు లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షం వచ్చిన వెంటనే ధాన్యాన్ని రక్షించే చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. నెలల తరబడి కష్టపడి పండించిన పంట కళ్లముందే పాడైపోతోంది. ఇప్పుడు ప్రభుత్వం కొనకపోతే మా పరిస్థితి ఏమిటి" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు తిరస్కరిస్తారనే భయంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకుని తడిసిన ధాన్యాన్ని ప్రత్యేకంగా కొనుగోలు చేయాలని, పెండింగ్‌లో ఉన్నధాన్యాన్ని వెంటనే తరలించేందుకు అదనపు లారీలను ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అకాలవర్షంతో నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ప్రకటించాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

# కేటీఆర్‌పై ఫిర్యాదు

## సీపీని కలిసిన ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు

**హనుమకొండ బ్యూరో : మే 6.** ప్రభాత వార్త వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు కేఆర్ నాగరాజు, హనుమకొండ,వరంగల్ జిల్లాల డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అయూబ్ కలిసి కేటీఆర్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు హంటర్ రోడ్డులో నిర్వహించిన సభలో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ప్రజాప్రతినిధిగా బాధ్యతారాహిత్యంగా, అసభ్యకరంగా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేస్తూ, చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సంబంధించిన అన్ని సెక్షన్ల కింద వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో విద్వేషం రేకెత్తించేలా, వ్యక్తిగత పరువు నష్టం కలిగించేలా చేసిన ఈ వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీని కోరారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా నిరోధించేందుకు చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని కోరారు.



## మూగ జీవాల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త

మూగ జీవాల రక్షణను ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శి నూతనకంటి ప్రశాంత్ అన్నారు. బుధవారం పొనకల్ గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో పక్షుల దాహం తీర్చడానికి, ఆకలిని నివారించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశార.

మొక్కజొన్నలు పక్షులకు ఆహారంగా, వరి ధాన్యం పక్షుల మేత కోసం, నీటి తొట్లను వేసవి తాపం నుండి పక్షులకు ఉపశమనం కలిగించడానికి స్వచ్ఛమైన నీటి వసతిని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్షులను కాపాడుకుందాం ప్రకృతిని రక్షించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెట్టుపల్లి శివాజీ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్, స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం టీవీ ముక్త్ భారత్ క్షయ వ్యాధి రహిత భారతదేశంగా ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 52మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఎక్స్‌రే నిర్వహించారు. ఎక్స్‌రే తీసి వ్యాధి నిర్ధారణ చేశారు. ఊపిరితిత్తుల జబ్బు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్‌కుమార్, దుర్గారాణి, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, సీనియర్ ట్రీట్మెంట్ ల్యాబ్ సూపర్‌వైజర్ శ్రీధర్, రంజిత్‌కుమార్, స్టాఫ్ నర్సు సబిత, శృతి, ఎల్టీ స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎం, పత్తి సరస్వతి, ఆశా కార్యకర్తలు పల్లె రాధిక, సునిత, సరళ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ముస్కుల తిరుపతిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో ఉపసర్పంచ్ నగరబోయిన కట్టయ్య, నాయకులు జంగ జంగ రంగారెడ్డి, ఒరుగంటి అశోక్, నర్సయ్య, మామిడాల వేణు, రాజు, కన్నెబోయిన రాజయ్య, కొండబత్తుల రవీందర్, గోవిందు మురహరి, ముస్కు సంపత్, గోవిందు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్

దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన కొండబత్తుల అశోక్ రాజమణి దంపతుల కుమార్తె రత్నకీర్తన–శ్రీకాంత్‌ల వివాహానికి మాజీ సర్పంచ్ పెండ్యాల మమత రాజు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. అనంతరం నూతన దంపతులకు చీర సారెతో పాటు రూ.10116 అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల తరుణ్, నాగరాజు, రావుల కవిత, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి

చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త



రైతు సభ్యులుగా ఉండే ప్రాథమిక వ్యవసాయ ప్రాథమిక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సహకార సంఘాల పాలకవర్గం పదవీ కాలం పూర్తయిన ఎన్నికలు జరుపక పోవడం సరికాదన్నారు. ప్రభుత్వం సహకార సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలని, అలా కాకుండా ప్రభుత్వం నామినేటెడ్ ద్వారా సొసైటిలకు పాలకవర్గాలను ఏర్పాటు చేయడాన్ని సహించమన్నారు. సహకార సంఘాలు అన్ని వర్గాల రైతులకు సంబంధించినవన్నారు. అలాంటి వాటిని ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. అలాగే సంఘాల్లో రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు. సంఘాలకు పాలకవర్గాలు ఉంటేనే బాధ్యతగా పనిచేస్తాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నామినేటెడ్ విధానాన్ని విరమించుకోవాలన్నారు.

### బాధ్యతలు చేపట్టిన సొసైటి పాలకవర్గాలు



చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త

కొద్ది నెలల క్రితం రద్దయినటువంటి సహకార సంఘాల పాలకవర్గాలు తిరిగి అధికారంలోకి వచ్చాయి. సహకార సంఘాల పదవి కాలం పూర్తికావడంతో గత డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. కాగా దీనిపై పాలకవర్గ సభ్యులు కోర్టును ఆశ్రయించారు. సహకార సంఘాల నిబంధనలు పిటీషనర్ల వాదనలు విన్న న్యాయస్థానాలు ఇటీవలే తీర్పునిచ్చింది. దీనికి అనుగుణంగా సహకార శాఖ కమీషనర్ రిజిస్టర్ ఆదేశాల మేరకు జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అధ్యక్షులుగా చింతకింది వంశీకృష్ణ ఆధ్వర్యంలో పాలకవర్గం బుధవారం బాధ్యతలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జంగిలి బాబు, జున్నుతుల రమాదేవి, కంచ కోమల, మజ్జిగ రాంబాబు, మంచాల సరిత, ఎండి.బషీర్, బానోతు పూలు శంకర్, ఎర్ర మంజుల, గూళ్ల కవిత, ఇస్లావత్ గోపి, సొసైటి సీఈవో రవి, తదితరులు ఉన్నారు.

**–అమీనాబాద్ సహకార సంఘంలో....** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పాలకవర్గం తిరిగి బాధ్యతలు చేపట్టింది. ఈ మేరకు చైర్మన్ మురహరి రవి ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య డైరెక్టర్లు బండి స్వరూప, హుస్సేన్, నర్సయ్య, ఏకాంతం, కొమ్మాలు, కాంతమ్మ తదితరులు బాధ్యతలు చేపట్టారు. అలాగే ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పులి రమేష్, సిబ్బంది అశోక్, ఎల్లయ్య, ప్రవీణ్ ఉన్నారు.

### మర్రిపల్లిలో సీసీ రోడ్ల ప్లాటుఫారం పనులు

దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త



మండలంలోని మర్రిపల్లి గ్రామంలోని బీరప్ప ఆలయ ఆవరణంలో సీసీ ప్లాటుఫారం పనులను యాదవ కులస్తుల అభ్యర్థన మేరకు బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, మండల నాయకులు జంగిలి రవి, కొలుగూరి సుమంత్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుంట రాజుకుమార్, మాజీ సర్పంచ్ ద్యాగం రాజేందర్, యాదవ సంఘం పెద్దలు ఇట్టబోయిన స్వామి, గాజు పెద్ద రాజయ్య, బత్తిని బిక్షపతి, కన్నెబోయిన సాయిలు, గాజు శ్రీనివాస్, గొరె రవి, ఇట్టబోయిన ఐలయ్య, బోయిని శ్రీనివాస్, కుంట సాంబయ్య, భాషబోయిన సంజీవ, గాజు చిన్న రాజయ్య, గాజు బిక్షపతి, దేవేందర్, వంగ ఎర్రయ్య, ఇట్టబోయిన శ్రీను, గాజు నాగరాజు, కన్నెబోయిన సురేష్, వార్డుమెంబర్ గాజు శివాజీ, మాజీ వార్డుమెంబర్ అల్లాపురం ప్రదీప్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నెక్కొండ, మే 6, ప్రభాతవార్త

మండలంలోని అలంకానిపేటలో సొసైటీ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, కోశాధికారి కేటీ సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐదునూరి సాయికృష్ణ, మార్కెట్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, అలంకానిపేట సర్పంచ్ రాంపెల్లి నిరోష, శ్రవణ్ గౌడ్, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి రత్నం బొమ్మెరాబోయిన రమేష్‌యాదవ్, సెల్ మండల అధ్యక్షులు ఐదంపాక ప్రకాష్, ఎర్ర సురేందర్ అన్వేష్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దయాకర్, రైతులుతదితరులు పాల్గొన్నారు.

## సురేఖ తన మంత్రికి పదవికి రాజీనామా చేయాలి



చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త

దేవుడి పట్ల బాధ్యతరహితంగా మాట్లాడిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తన పదవికి రాజీనామా చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్ అన్నారు. జై శ్రీరామ్ అంటే డబ్బులు రాలుతాయా అని మంత్రి చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్న మంత్రి ఇలా మాట్లాడటం వద్దూరంగా ఉందన్నారు. అభివృద్ధికి పాటుపడాల్సిన మంత్రి ఇలా దిగజారుడు మాటలు మాట్లాడటాన్ని ప్రజలు క్షమించరన్నారు. ఇప్పటికైనా మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.

## రైతు సంగ్రామ సదస్సుకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



చెన్నారావుపేట, మే 6, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేట నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతు సంగ్రామ సదస్సుకు తరలివెళ్లారు. హన్మకొండలోని హంటర్ రోడ్డులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా రైతు సంగ్రామ బహిరంగ సభ విజయవంతానికి ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న జెండా ఊపగా వాహనాలు ర్యాలీగా తరలివెళ్లాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## పంకెనలో శ్రీ సీతారామచంద్ర స్వామి నూతన ఆలయానికి శంకుస్థాపన

### పంచలోహాలు, నవరత్నాలతో వైభవంగా పూజా కార్యక్రమాలు

**పలిమెల, మే 06,ప్రభాత వార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. గ్రామ శివారులో లెంకలగడ్డ వెళ్లే ప్రధాన రహదారికి కుడివైపున ఉన్న విశాల ప్రాంగణంలో జరిగిన ఈ పవిత్ర కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య సాగింది

**వేద మంత్రాల మధ్య శుభారంభం......**

గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం, ఉప సర్పంచ్ మేకల రాజక్క, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, పూజారుల సమక్షంలో శంకు శిలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం శంకు శిలను, ఇటుకలను చేతబట్టి "జై శ్రీరామ్" నామస్మరణతో హనుమాన్ జెండాతో భక్తులు గర్భగుడి స్థలం చుట్టూ ప్రదక్షి ణలు చేశారు. గర్భగుడి కోసం తవ్విన ప్రదేశంలోకి దిగి మధ్యభాగంలో శంకుస్థాపన చేయడంతో గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మికోత్సాహం వెల్లివిరిసింది.

**పంచలోహాలు, నవరత్నాలతో పూజలు.....**

ఆలయ శంకుస్థాపనలో పూజారుల



మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శిలా శంకుస్థాపనలో రకరకాల ధాన్యాలు, పంచలోహాలు, నవరత్నాలను వినియోగించి యంత్ర స్థాపన కూడా చేశారు. కొబ్బరి కాయలు కొట్టి, మంగళ హారతులతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. పూజ, శంకుస్థాపన అనంతరం యాగం నిర్వహించి అందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**గ్రామంలో మొట్టమొదటి రామాలయం**

ఈ సందర్భంగా నూతన ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "మా పంకెన గ్రామంలో నూతన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం చాలా శుభపరిణామం. ఇది మా గ్రామంలో నిర్మించే మొట్టమొదటి ఆలయం. దీనిని త్వరగా పూర్తి చేసే బాధ్యత మా అందరిపై ఉంది. గ్రామ ప్రజల, దాతల ఆర్థిక సహాయ, సహకారాలతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం" అని తెలిపారు. ఈ ఆలయంలో సీతారాముల విగ్రహాలతో పాటు హనుమాన్ తదితర విగ్రహాలను కూడా ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మా గ్రామంపై సీతారాముల, ఆంజనేయ స్వామి అనుగ్రహం ఉండి, ప్రజలు సుఖశాంతులతో, పాడిపంటలతో ఆనందంగా ఉండాలని వారు ఆకాంక్షి ంచారు.

**స్థలదానం చేసిన బొచ్చు రామక్కమల్లయ్యకు కృతజ్ఞతలు....**

ఆలయ నిర్మాణం కోసం స్థలాన్ని దానం చేసిన గ్రామస్తులు బొచ్చు సమ్మయ్యకు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన త్యాగం గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మశ్రీ కాగితపు గణేశ్వరాచార్యులు, కాగితపు ముక్తేశ్వరాచార్యులు, ముప్పిడోజు రాజేశ్వరాచార్యులు, పత్తిపాక శశి శర్మ, రాళ్ళబండి రామాచార్యులు, అనంతోజు ఉదయచార్యులు హాజరై వేద మంత్రాలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు సైతం ఉత్సాహంతో ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

## తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**మహాదేవపూర్, మే 6, ప్రభతవార్త**



రైతులకు ఇబ్బంది లేకుండా ఆకాలవర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలంలోని మహాదేవ పూర్, సూరారం గ్రామాలలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం పరిస్థితిని స్వయంగా పరిశీలించి, రైతులతో ముకాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందొద్దని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కాటారంలోని అన్నపూర్ణ పారబాయిల్ రైస్ మిల్ తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు మరియు రవాణా, దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం కాకుండా పర్యవేక్షణకు మిల్లుల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేయాలని డీఎంకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణాకు లారీలు అందుబాటులో ఉంచాలని, ఇబ్బంది లేకుండా చూడాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, ఎంపిడిఓ రవీందర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### పెండింగ్ భూ సమస్యలపై కలెక్టర్ సీరియస్

### పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశం

### తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామా, బల్క్ భూ సమస్యలు తదితర అంశాలపై అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతీలో అందిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. అలాగే సాదాబైనామల సమస్యలను కూడా జాప్యం చేయకుండా పరిష్కరించాలని పేర్కొన్నారు. దరఖాస్తు దారులకు నోటీసులు అందించి సత్వరం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పలు మండలాల్లో ఉన్న బల్క్ ల్యాండ్ సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ బాలకృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి కుసుమ కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### రైతులకు ఇబ్బంది కలిగితే ఉపేక్షించేది లేదు

### ఐడీఓసీ సమీక్షలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లారీలు అందుబాటులో ఉన్నాయని లెక్కలు చెబుతున్నారు కానీ క్షేత్రస్థాయిలో లారీలు అందుబాటులో ఉండటం లేదని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, రెవెన్యూ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్లు, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లారీలు సమయానికి అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని క్షేత్రస్థాయిలో తనిఖీలు మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మిల్లులు వద్ద దిగుమతిలో జాప్యం జరుగకుండా సమృద్ధిగా హమాలీలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. లారీలు ఏ ఏ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతున్నారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. టెండర్ లో ఇచ్చిన ప్రకారం లారీలు అందుబాటులో ఉండాలని సహకార, డిఆర్డిఓలు పరిశీలించాలని పర్యవేక్షణ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలుపై ప్రతి రోజు నివేదికలు ఇవ్వాలని డిఎంను ఆదేశించారు. ప్రతి మిల్లు దగ్గర దిగుమతి పర్యవేక్షణకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. తహసీల్దార్లు తనిఖీ చేయాలని స్పష్టంచేశారు. రైతులకు ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, రవాణా అధికారి సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబూరావు, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం..అన్నదాత కంటతడి

### తడిసి ముద్దయిన వరి ధాన్యం..!

### కళ్లముందే నీట మునిగిన వేల క్వింటాళ్ల పంట

### ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

**మహాదేవపూర్, మే 6, ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతలను అగాధంలోకి నెట్టాయి. ఆరుగాలం కష్టపడి పండించి, చేతికొచ్చిన పంటను అమ్ముకుందామని ఆశపడ్డ రైతులకు వరుణుడు శాపంగా మారాడు. ఈదురు గాలులు, వడగళ్లతో కూడిన భారీ వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులు, కల్లాల్లో ఆరబోసిన వేల క్వింటాళ్ల వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది.

**లబోదిబోమంటున్న రైతులు...**

పంట కోతలు పూర్తయి ధాన్యాన్ని విక్రయించేందుకు కేంద్రాలకు తరలించిన సమయంలో కురిసిన ఈ అకస్మాత్తు వర్షం రైతులకు భారీ నష్టాన్ని మిగిల్చింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి వంటి జిల్లాల్లో వర్షపు నీరు కల్లాల్లోకి చేరడంతో ధాన్యం కొట్టుకుపోవడమే కాకుండా, తడిసిన వడ్లు మొలకెత్తే అవకాశం ఉందని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు...**

సకాలంలో కొనుగోళ్లు జరగకపోవడం, గన్ని బ్యాగుల కొరత, మరియు రవాణా సౌకర్యాల లేమి వల్లే ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోయి తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు తగిన పరిహారం చెల్లించాలని ఆయా రాజకీయ పార్టీల నేతలు, రైతులు, ప్రజలు తదితరులు కోరుతున్నారు.



# మొక్కజొన్న పొట్టుకు నిప్పు- కిలోమీటర్ మేర మంటల రౌద్రం

నెక్కొండ, మే 6, ప్రభాతవార్త

నెక్కొండ మండలం అమీన్‌పేట గుట్ట వద్ద ఏర్పాటు చేసిన మక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద జరిగిన అగ్ని ప్రమాదం రైతులను గడగడలాడించింది. వేల క్వింటాళ్ల మక్కజొన్న నిల్వ చేసి ఉంచిన ఈ కేంద్రం ఒక్కసారిగా మంటల ముప్పులో చిక్కుకోవడం తీవ్ర కలకలం రేపింది. పంట కోత అనంతరం ఎండిపోయిన మొక్కజొన్న పొట్టుకు గుర్తు తెలియని వ్యక్తి నిప్పు పెట్టడంతో మంటలు క్షణాల్లోనే ఎగిసిపడి



కిలోమీటర్ మేరకు వ్యాపించాయి. వేడి గాలుల దెబ్బకు మంటలు ఉధృతంగా మారి సమీప పొలాలపైకి దూసుకెళ్లడంతో రైతులు ప్రాణాలు పణంగా పెట్టి మంటలను ఆర్పేందుకు యత్నించినా అదుపులోకి తీసుకురాలేక తీవ్ర



ఆందోళనకు గురయ్యారు. మంటలు కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన మక్కజొన్నకు చివరి అంచుకు చేరడంతో క్షణాల్లోనే మొత్తం పంట దగ్ధమయ్యే పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదం జరిగి ఉంటే కోట్ల రూపాయల నష్టం తప్పదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న నెక్కొండ ఎస్సై మహేందర్ రెడ్డి వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించగా, నర్సంపేట నుంచి అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఇదే సమయంలో నర్సంపేట నుంచి ప్రయాణిస్తున్న ప్రవీణ్ పరిస్థితిని గమనించి స్వచ్ఛందంగా ముందుకొచ్చి తన డోజర్ సహాయంతో మంటలు మరింత వ్యాపించకుండా అడ్డుకట్ట వేశాడు. అతని చొరవతో భారీ విపత్తు తృటిలో తప్పి, కోట్ల రూపాయల నష్టం నుంచి రైతులు బయటపడ్డారు. ప్రవీణ్ సేవలను స్థానికులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. అయితే ఈ ఘటన ప్రభుత్వ యంత్రాంగ నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేసింది. వేల క్వింటాళ్ల పంట నిల్వ ఉన్న కొనుగోలు కేంద్రం వద్ద కనీస భద్రతా చర్యలు లేకపోవడం రైతుల్లో ఆగ్రహం



రగిలిస్తోంది. ఇంత పెద్ద ప్రమాదం చోటుచేసుకున్నా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులు స్పందించకపోవడం పట్ల రైతులు మండిపడుతున్నారు. వెంటనే ప్రభుత్వం రంగంలోకి దిగి పంటలను కొనుగోలు చేసి గోదాములకు తరలిస్తూ, భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని రైతులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపల్ సమావేశంలో రసాభాస

## - కోరం వివాదం...
## - కమిషనర్‌పై ఎజెండాప్రతులు విసిరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

జనగామ, మే 6 ప్రభాతవార్త :

జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం మంగళవారం తీవ్రఉద్రిక్తతల మధ్య రసాభాసగా ముగిసింది. పూర్తికోరం లేకుండానే సమావేశాన్ని నిర్వహించి ఎజెండాలోని అంశాలను ఆమోదించడంపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు తీవ్రఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరైనప్పటికీ సమావేశాన్ని కొనసాగించడం వివాదానికి దారితీసింది. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే కోరంఅంశంపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు చైర్మన్ పోడియం ఎదుట ఆందోళనకు దిగారు. అయినప్పటికీ చైర్మన్ ఎజెండాలోని అంశాలను ఆమోదిస్తూ సభ ముగిసినట్లు ప్రకటించారు. దీంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్‌ను నిలదీశారు. 51 పేజీల





ఎజెండాను కేవలం 11 నిమిషాల్లో ఎలాచదివి ఆమోదించారు" అంటూ కమిషనర్‌ను ప్రశ్నించారు. అయితే కమిషనర్ సరైన సమాధానం ఇవ్వకుండా సంబంధం లేనట్లుగా వ్యవహరించడంతో ఆందోళన మరింత ఉధృతమైంది. ఆగ్రహంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎజెండా ప్రతులను చించి కమిషనర్‌పై వడేశారు. అంతటితో ఆగకుండా సమావేశం అనంతరం బయటకు వెళ్తున్న కమిషనర్ కారుకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు అడ్డుగా నిలబడి నిరసన తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి కౌన్సిలర్లను శాంతింపజేయడంతో గొడవ సద్దుమణిగింది. మొత్తంగా సమావేశంలో ఆమోదించిన బిల్లుల్లో ప్రజలకు ఉపయోగపడే అంశాలు ఒక్కటి కూడా లేవని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. "పట్టణ ప్రజా సమస్యలపై ఖర్చుపెట్టకుండా కుక్కలు, పందులు, తాగుడు తిన్నోడికే ఖర్చులు పెడుతున్నారు" అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ, "సమావేశం ప్రారంభమైనప్పుడు 11మంది సభ్యులు హాజరయ్యారు. వారిలో ఒకరిద్దరు మినహా మిగతా సభ్యులంతా బిల్లులను ఆమోదించారు. ఇందులో నేను చేసేది ఏమీ లేదు" అని సమాధానం ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించాల్సిన మున్సిపల్ సమావేశం ఆరోపణలు, నిరసనలు, గందరగోళం మధ్య ముగియడం పట్టణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# రైతు సంఘాల సదస్సుకు వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు



దుగ్గొండి, మే 6, ప్రభాతవార్త

హన్మకొండలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రైతు సంగ్రామ సదస్సుకు మండలంలోని నాచినపల్లి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కల్వకుంట్ల తారక రామరావు హాజరవుతారని స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నగరబోయిన కట్టయ్య, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, ఒరుగంటి అశోక్, మామిడాల వేణు రజినీకర్, లక్ష్మినారాయణ, జంగ రంగారెడ్డి, చెప్యాల రాజు, గోవిందు మురహరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంగ్రామ సదస్సుకు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



ఖానాపురం, మే 6, ప్రభాతవార్త

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై చేస్తున్న ధమనకాండకు నిరసనగా నేడు కేటీఆర్ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహిస్తున్న రైతు సంగ్రామ సదస్సుకు ఖానాపురం మండలం నుండి భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందని రైతులపై దమనకాండ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలనీ రైతులకు పిలుపునిచ్చారు. రాబందుల రాజ్యం పోయి రైతు రాజ్యం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ ,వేజెల్ల కిషన్ రావు ,సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ గ్రామపార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ ఉప సర్పంచ్ ఉప్పు రాజు సొసైటీ డైరెక్టర్ నీలం సాంబయ్య వార్డు సభ్యులు అజహర్ మాజీ ఎంపీటీసీ బోడ పూలు నాయక్ మాజీ ఉప సర్పంచ్ మేడిద కుమార్ పార్టీ నాయకులు వల్లెపు శ్రీనివాస్, భూక్య నవీన్, తూనం నాగరాజు, మొయినుద్దీన్, మద్రి ప్రేమయ్య, గంగాపురం రాజు, కోయగూరి కుమార్, ఒర్సు రవి, నామాల రవి, కుందనపల్లి సుధాకర్, కామిశెట్టి సుధీర్, కోడూరి స్వామి, గుంటి వెంకటేశ్వర్లు, చెన్నూరు సత్యం, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మొరం రవాణా టిప్పర్‌లారీ సీజ్

బచ్చన్నపేట, మే 6 ప్రభాతవార్త :

సిద్దిపేట జిల్లా వట్టిపల్లి గ్రామంనుండి అనుమతులు లేకుండా అక్రమంగా



మొరం తరలిస్తున్న టిప్పర్‌లారీని పోలీసులు సాల్వాపూర్ గ్రామంలో పట్టుకుని సీజ్‌చేశారు. ఈ ఘటనలో లారీడ్రైవర్ యజమానిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. అక్రమ రవాణా తవ్వకాలపై కఠినచర్యలు కొనసాగుతాయని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే బచ్చన్నపేట పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏఈఓల వద్ద రైతులు మొబైల్‌నంబర్ అప్‌డేట్ చేసుకోవాలి

## - ఏఓ అక్కిరెడ్డి కరుణాకర్‌రెడ్డి

నర్మెట, మే 6 ప్రభాతవార్త :



నర్మెట మండలపరిధిలోని రైతులు తాము వినియోగిస్తున్న మొబైల్ నెంబర్ క్లస్టర్ పరిధిలోని ఏఈవోలవద్ద అప్డేట్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అక్కిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. నర్మెట మండలకేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఆయన మాట్లాడుతూ మొబైల్‌నెంబర్ అప్డేట్ చేయని రైతులకు వర్షాకాలం సాగుకు యూరియా కొనుగోలుచేసే అవకాశం ఉండదని రైతులు గమనించి ఏఈఓ లను సంప్రదించాలని తెలిపారు.

# పాలెం ప్రాజెక్టులో గుర్తుతెలియని వ్యక్తి మృతి.

వెంకటాపురం ప్రభాత వార్త,



ములుగు జిల్లా, వెంకటాపురం మండలం రాచపల్లి గ్రామ సమీపంలోని పాలెం ప్రాజెక్టులో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉంటుందని పేర్కొన్నారు. మృతుడి నుదుటిపై హనుమాన్ బొట్టు ఉండగా, ఎత్తు సుమారు 5 అడుగుల 1 ఇంచు ఉంది. తెలుపు రంగు చొక్కా, తెలుపు ఫుల్ బనియన్, డార్క్ బ్లూ రంగు ప్యాంటు, మిల్టన్ బ్రాండ్ డార్క్ బ్లూ అండర్వేర్ ధరించి ఉన్నాడు. బ్లాక్ కలర్ పీయూ కూల్ బ్రాండ్ చెప్పులు వేసుకున్నాడు. కుడి చేతి చూపుడు వేలికి రాగి ఉంగరం, చేతికి నల్ల దారం, కుడి కాలికి చికా దారం ఉన్నాయి. మృతదేహం ఆనవాళ్ల ఆధారంగా ఎవరైనా గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# కొండాయి వంతెన పనులను పరిశీలించిన మంత్రి సీతక్క

**వంతెన నిర్మాణం వేగవంతం చేయాలని**

**అధికారులకు ఆదేశాలు**






**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,మే6:** ఏటూరునాగారం మండలంలో రూ.16.50 కోట్ల నిధులతో నిర్మిస్తున్న కొండాయి వంతెన పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క బుధవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా వంతెన నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. నత్తనడకన సాగుతున్న పనులపై అధికారులను, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులను ప్రశ్నించినట్లు తెలిసింది. ప్రజలకు అత్యంత అవసరమైన ఈ వంతెన నిర్మాణాన్ని వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేసినట్లు సమాచారం. కొండాయి ప్రాంత ప్రజలకు వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వంతెన నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. వంతెన పూర్తయితే ఏటూరు నాగారం మండలంలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో, మేడారం వన దేవతల సందర్శనకు వచ్చి భక్తులకు, స్థానిక ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కలగనుంది.పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, నిర్మాణ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించినట్లు తెలిసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్ష్మీపురం సమగ్ర అభివృద్ధికై ఆదర్శ గ్రామ నిర్మాణానికి అడుగులు

**గ్రామ అభివృద్ధే బాలవికాస లక్ష్యం .**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే కేవలం ప్రభుత్వ నిధులు ఉంటే సరిపోదు ఆ గ్రామ ప్రజల భాగస్వామ్యం, నాయకుల దార్శనికత అంతే ముఖ్యం. ఇదే ఉద్దేశంతో,లక్ష్మీపురం గ్రామంలో "ఆదర్శ గ్రామ నిర్మాణం" కోసం బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒక కీలక సమావేశం నిర్వహించబడింది.బాల వికాస్ సంస్థ విశిష్ట తగత 40 సంవత్సరాలుగా తెలంగాణతో పాటు మరో 8 పొరుగు రాష్ట్రాలలో గ్రామీణాభివృద్ధి పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఖిబాల వికాస్ఖి సంస్థ, ఇప్పుడు లక్ష్మీపురం గ్రామాన్ని దత్తత తీసుకోవడం శుభపరిణ్నామగా చెప్పుకోవచ్చు గ్రామాల అభివృద్ధి అనేది కేవలం ఒక్కరితో సాధ్యం కాదని, ప్రజలందరూ ఒకే ఆశయం కోసం పని చేసినప్పుడే మార్పు వస్తుందని ఈ సంస్థ బలంగా నమ్ముతుంది.ఈ సమావేశంలో బాల వికాస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, వినయ్ కుమార్ మరియు శంకర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి కావాల్సిన ముఖ్య సూత్రాలను వివరించారు. అలాగే స్థిరమైన మార్పుతోనే నాయకులు, ప్రజలు కలిసి పనిచేసినప్పుడే గ్రామంలో శాశ్వత మార్పు వస్తుందనీ తెలిపారు.అదేవిధంగా స్థానిక నాయకత్వం ప్రజల భాగస్వామ్యంలేనిదే ఏమి చేయలేమని చెప్పారు. గ్రామ సర్పంచ్ లకవత్ జిమ్మిలాల్ మాట్లాడుతూ, బాల వికాస్ సంస్థ తమ గ్రామాన్ని దత్తత తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రతి వీధి నుండి ప్రజలు భాగస్వామ్యమయ్యేలా చూసుకుంటామని, గ్రామ పంచాయతీ నుండి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే, ఉప సర్పంచ్ ఎట్టి వెంకటేష్ మరియు వార్డు సభ్యులు సైతం ఊరి బాగు కోసం కష్ట పడడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి కమిటీ సమావేశం ఈనెల మే 23. నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రస్థానంలో భాగంగా, మరింత లోతైన ప్రణాళికలు రూపొందించడానికి ఈ నెల 23వ తేదీన ప్రత్యేక అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సమావేశం గ్రామం యొక్క భవిష్యత్తును నిర్ణయించే దిశగా కీలక అడుగు కానుంది. "గ్రామ స్వరాజ్యం" రావాలంటే ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామి కావాలి. లక్ష్మీపురం గ్రామాన్ని ఒక ఆదర్శవంతమైన గ్రామంగా మార్చే ఈ మహత్తర కార్యంలో ప్రతి ఒక్కరూ మే 23న జరిగే సమావేశానికి హాజరై, తమ వంతు సహకారాన్ని అందించాలని గ్రామ పెద్దలు ప్రజలు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున రావాలని కోరుతున్నారు.

## మైనారిటీ అభ్యర్థులకు ఉచిత సివిల్ సర్వీసుల శిక్షణ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి కేంద్ర సివిల్ సర్వీసుల అర్హత పరీక్ష2026 కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు ములుగు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి. రామ్ మోహన్ తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వు విభాగాల్లో దివ్యాంగులకు 5 శాతం సీట్లు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరా బాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ అధ్యయన కేంద్రంలో మొదటి సారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఎంపిక పూర్తిగా ప్రతిభ ఆధారంగానే జరుగు తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన సాధారణ, వృత్తి విద్యా డిగ్రీ పూర్తిచేసిన మైనారిటీ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు మే 7 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుల చివరి తేదీ మే 31 అని తెలిపారు. ప్రవేశ పరీక్ష జూన్ 14న జిల్లా కేంద్రాల్లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల కోసం వెబ్‌సైట్: https://cet.cgg.gov.in/tmreis అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించకూడదని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కోరారు.

## చిన్నబోయినపల్లిలో ॥ కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 6 :**

మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రూ.1.46 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలోని అన్ని గ్రామాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సౌకర్యం అందించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అనసూయ సీతక్క తెలిపారు. చిన్నబోయినపల్లి 1.46 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఉప విద్యుత్ కేంద్రం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని ఈ ఉపకేంద్రం ద్వారా సుమారు చుట్టుపక్కల 14 గిరిజన గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఎస్ ఈ బిక్షపతి, డి ఈ నాగేశ్వరరావు స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## జిల్లా వ్యాప్తంగా విద్యుత్ మౌలిక వసతుల విస్తరణ

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**



ములుగు జిల్లా వ్యాప్తంగా నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యంగా రూ.41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ములుగు గట్టమ్మ వద్ద తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రూ.3.76 కోట్ల వ్యయంతో నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే మూడు ఉప కేంద్రాలు వినియోగంలోకి వచ్చాయని, మరో ఉప కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. మిగిలిన ఉప కేంద్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, టీఎస్ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఎస్ఈ బిక్షపతి, డీఈ నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పైడకుల మల్లేష్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా జవహర్ లాల్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్న బహిరంగ సభను ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ములుగు జిల్లా నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వరంగల్ ఉమ్మడి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం సుమారు ..8000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ప్రధాని పర్యటన గర్వకారణమని తెలిపారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో ఘన విజయాన్ని సాధించడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతులు, మహిళలు, యువకులు సహా అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు.ఇటీవల రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని పేర్కొంటూ, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మే 10న జరిగే బహిరంగ సభను పండుగ వాతావరణంలో నిర్వహించి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, శ్రీమంతుల రవింద్రాచారి (జిల్లా ప్రధాన కార్యదర్శి), కారుపోతుల దేవేందర్, రెడ్డి శ్రీనివాస్, గంగుల రాజ్ కుమార్, మేరుగు క్రృష్ణ మూర్తి,గూడెపు సంతోష్, తంగెల్లపల్లి శ్రీధర్, పెసరు యాదగిరి, బెల్లంకొండ వినోద్, రాజు,భీముడు,శ్రీధర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో వినూత్నంగా ప్రజా దర్బార్

ప్రజల అర్జీలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తున్నాం.

గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యం

ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు. మంత్రి సీతక్క







**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 6 :** ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం చేపట్టినట్లు ఈ కార్యక్రమం రాష్ట్రం లోనే మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో వినూత్నంగా ప్రారంభించడం, ఈ కార్యక్రమం ద్వారా పేదల సమస్యలను సత్వరమే పరిష్క రించడమే ప్రధాన ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజల అర్జీలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ , ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఏటూరు నాగారం మండలం లోని కొండాయి గ్రామం ఆశ్రమ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా దర్బార్ దరఖాస్తు ఫామ్ ను మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ఆవిష్కరించి, కొండాయి, దొడ్ల, మల్యాల,దొడ్ల కొత్తూరు, గోవింద రాజుల కాలనీ గ్రామాల ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో చిన్నబోయినపల్లి, శివాపూర్, షాపల్లి గ్రామాల ప్రజల నుంచి మంత్రి దనసరి అనసూయ సీతక్క,దరఖాస్తులను స్వీక రించారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో ప్రత్యేక ప్రజా దర్బార్ కార్య క్రమానికి శ్రీకారం చుట్టి వడివడిగా గ్రామాలలోని ప్రజల సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించుకుంటూ జిల్లాను అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునే ఫిర్యాదు దారుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు ఫారాన్ని రూపొందించడం జరిగిందని అందులో అర్జీదారులు తమ సమస్యలను తెలియ జేయవచ్చని అన్నారు. కొండాయి గ్రామంలో అర్హులైన 115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జంపన్న వాగు ప్రవాహం ఒడ్డున ఎట్టి పరిస్థితుల్లో ఇండ్లను నిర్మించుకోకుండా సురక్షిత ప్రాంతాలలో శాశ్వత ప్రతి పాదికన ఇండ్లను నిర్మించుకోవాలని సూచిం చారు. ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో అనేకమంది ఫిర్యాదు దారులు ఎక్కువ సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నూతన పెన్షన్ల మంజూరు, అటవీ భూముల సమస్యలు గూర్చి అర్జీలు సమర్పిస్తు న్నారని వాటన్నిటిని ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి అర్హులైన జాబితా సిద్ధం చేస్తున్నామని, రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగు తుందని అన్నారు. జూన్ మాసంలో నూతన పెన్షన్లను అందించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందని స్పష్టం చేశారు. అటవీ భూముల పలు సమస్యలు తలెత్తుతున్న తరుణంలో త్వరలోనే అటవీశాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సమస్యలను పరిష్క రించే విధంగా విధివిధానాలు రూపొం దిస్తామని హామీ ఇచ్చారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని రాష్ట్రంలోనే అధిక అటవీ విస్తీర్ణంలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ప్రథమ స్థానంలో రావడం గర్వకారణంగా ఉందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను, కృషి చేసిన ఉపాధ్యాయులను అధికారులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభి నందించారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన నేరుగా తమకు తెలియజేయవచ్చుని సూచించారు. అధికారులు సమన్వయంతో శక్తి వంచన లేకుండా పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ప్రతి గ్రామానికి ప్రభుత్వ సేవలు నిరంత రాయంగా అందించడానికి కృషి చేయా లన్నారు. అనంతరం పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 589/600 అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన ఏటూరు నాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కోరం కున్నత్ కృష్ణ అనే విద్యార్థిని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి శాలువతో సత్కరించి అభినందించారు. జిల్లాలోని అన్ని మండలాల యంసిసి కేంద్రాలకు స్వచ్ఛ భారత్ మిషన్ నిదుల ద్వారా 10 కంప్యూటర్లు, స్కానర్, ప్రింటర్ లను, ఏటూరు నాగారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి., సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, కొండాయి సర్పంచ్ ఆలం మానస, చిన్న బోయినపల్లి, షా పల్లి సర్పంచు లు జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు, తహసిల్దార్, యంపిడిఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులను రాజు చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఇందులో భాగంగానే రైతులకు ఎన్నడూ లేనటువంటి విధంగా రుణమాఫీ చేయడం జరిగిందని, వ్యవసాయ పెట్టుబడికి రైతు భరోసా కల్పిస్తున్నామని, వ్యవసాయ యంత్రాలపై ప్రత్యేక సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు.రైతు వారోత్సవాలలో భాగంగా హనుమకొండ వేదికగా మూడు రోజులపాటు విస్తృత స్థాయి అవగాహన కల్పిస్తూ వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ వివరాలను తెలియపరుస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.రైతులందరూ ఒకే రకమైన పంట సాగుపై ఆధారపడకుండా, భౌగోళిక పరిస్థితులు, ప్రజల డిమాండ్‌ను బట్టి పంటల సాగు మార్చాలని సూచించారు. వరి, పప్పుధాన్యాలు, పత్తి, పామాయిల్, కందులు, జొన్నలు వంటి రకరకాల పంటలు పండిస్తేనే సమతుల్యత ఉంటుందన్నారు. అధికారులు రైతులకు లాభం వచ్చే పంటలపై, కష్టం తక్కువ ఫలితం ఎక్కువ వచ్చే విధానాలపై, పంట మార్పిడి విధానాలపై అవగాహన కల్పించాలని, ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త

# అకాల వర్షం... అపార నష్టం

బుధవారం మధ్య రాత్రి గంటసేపు కుండపోత వాన

కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నేలపాలైంది

కొనుగోలు కేంద్రాలలో నిలిచిన వర్షపు నీరు





**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో బుధవారం రాత్రి ఒంటిగంట 5 నిమిషాల నుంచి 2 గంటల 10 నిమిషాల వరకు వర్ష బీభత్సం...గంటకు పైగా కురిసిన కుండపోత వానతో మండలమంతా అతలాకుతలమైంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి వరి చేనులు పూర్తిగా నేలకొరిగాయి. కోత దశలో ఉన్న వరి పంట గాలులు వీదడంతో, రైతులు తీవ్రంగా నష్టపోయారు. పిఎసిఎస్,ఐకేపీ సెంటర్లలో వర్షపు నీరు నిలవడం తో,ఆరబెట్టిన ధాన్యం రాశులు పూర్తిగా తడిచిపోయాయి.టార్పాలిన్లు కప్పినా ఉధృతికి అవి కొట్టుకుపోవడంతో క్వింటాళ్ల కొద్దీ ధాన్యం నీటిపాలైంది. అర్ధరాత్రి వేళ కరెంటు సరఫరా నిలిచిపోవడంతో గ్రామాలు చీకట్లో మునిగిపోయాయి.తహసీల్దార్, వ్యవసాయ అధికారులు ఉదయం పంట నష్టాన్ని పరిశీలించారు.తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు, ఐకేపీ నిర్వాహకులు కోరారు.

# భక్తి పారవశ్యంతో శ్రీ వేణుగోపాలస్వామి నాలుగోవ వార్శికోత్సవ వేడుకలు



**వెంకటాపూర్ (రామప్ప)ప్రభాతవార్త ::** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం (శ్రీకృష్ణ ఆలయం)లో నాలుగోవ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం రోజున ఉదయం నుంచే పూజ కార్యక్రమాలు జరిపారు. అనంతరం గోదా రుక్మిణీ సహిత శ్రీకృష్ణ కళ్యాణం తర్వాత మంగళహారతులు,భక్తిగీతాలపన, కోలాటం,నృత్యాలు, భజన బృందాలతో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలను కన్నుల పండుగగా వీక్షించారు. శ్రీకృష్ణ నామంతో భక్తి పారవశ్యంతో దేవాలయం మారుమోగింది. ముఖ్య అతిథిగా వచ్చిన మండల ఎస్ఐ చల్ల రాజు అర్చకులు ప్రత్యేకం గా ఆహ్వానించి శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామం లో పోలీస్ అధికారులు ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమం ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయాల కమిటీ అధ్యక్షుడు జనగాం రవి, సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్, ఉపసర్పంచ్ మోరే లింగస్వామి, గ్రామస్తులు భూక్య జవహర్లాల్, కొమురవెల్లి రమేష్, గట్టు ప్రశాంత్, గుడి కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు,పురోహితులు,అధిక సంఖ్యలో భక్తులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రాలను అకస్మితనికి

**రాయపర్తి ప్రభాతవార్త మే 6**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్వాహకులు బాధ్యతయుతంగా వ్యవహరించాలని వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. రాయపర్తి పిఎసిఎస్ పేర్కవేడు ఐకేపీ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా బుధవారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఆలస్యం లేకుండా ఏరోజు ఆరోజు తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలన్నారు. ఆ వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. ఏమైనా సమస్య వస్తే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని రైతులకు ఇబ్బంది కలిగేంతవరకు చూడకూడదు అన్నారు ..వేసవి ఎండల



నేపథ్యంలో నిర్వాహకులు రైతులు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం జి సంధ్యారాణి, డీఎస్ఓ కిష్టయ్య, తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, డీటీ గడ్డం మధుసూదన్, సర్పంచ్ గారే సంహేంద్ర బిక్షపతి, ఉప సర్పంచ్ రమేష్ ,ఆర్ ఐ చంద్రమోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు




## తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లోకి ఉమ్మడి వరంగల్ జిల్లా కార్మిక సీనియర్ నాయకుడు జల్లురి రమేష్

టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో..జల్గురి భేటీ



**నడికుడ,మే 06(ప్రభత వార్త):**

ఉమ్మడి వరంగల్ జిల్లా కార్మిక సీనియర్ నాయకుడు జల్గురి రమేష్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) లో చేరనున్నారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. తన అనుచరులతో కలిసి టీఆర్ఎస్ లో చేరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతంలో టీఆర్ఎస్ ను బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పరకాల నుండి బొచ్చు రాజు ఆత్మకూరు నుండి అఖిల్ మరియు యువ నాయకులు పాల్గొన్నారు

## మద్యం మహమ్మారిపై సమరశంఖం

**:కమలాపూర్,ఉప్పల్‌లో బెల్ట్ షాపులు బంద్**

**రెండు పంచాయతీల ఏకగ్రీవ తీర్మానం**

**అక్రమ విక్రయాలపై 10000 జరిమానా**

**సమాచారం ఇస్తే రూ.2 వేల రివార్డు**

**సర్పంచ్ పబ్బు సతీష్**

**కమలాపూర్: ప్రభాతవార్త. కమలాపూర్:**

మద్యం అక్రమ విక్రయాలతో అల్లాడుతున్న గ్రామాలకు ఊరట కలిగించే నిర్ణయాలు వెలువడ్డాయి. కమలాపూర్ మండల కేంద్రంతో పాటు ఉప్పల్ గ్రామంలోనూ బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని ఆయా గ్రామ పంచాయతీ పాలకవర్గాలు ఏకగ్రీవంగా తీర్మానించాయి.కమలాపూర్‌లో 15 నుంచి బంద్ అమలు: గత వారం జరిగిన జనరల్ బాడీ సమావేశ తీర్మానం మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి కమలాపూర్‌లో బెల్ట్ షాపులు బంద్ కానున్నాయని సర్పంచ్ పబ్బు సతీష్ వెల్లడించారు. 14వ తేదీలోగా నిర్వాహకులు నిల్వ ఉన్న మద్యాన్ని విక్రయించుకోవాలని, ఆ తర్వాత గౌరవప్రదమైన ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకోవాలని సూచించారు. 15 తర్వాత అక్రమంగా విక్రయిస్తే రూ.10,000 జరిమానా విధిస్తామని, సమాచారం ఇచ్చిన వారికి రూ.2,000 రివార్డు ఇస్తామని ప్రకటించారు.ఉప్పల్‌లోనూ ఉక్కుపాదం: 20.04.2026న జరిగిన ఉప్పల్ గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. లైసెన్స్ ఉన్న మద్యం షాపులో తప్ప ఎక్కడా అక్రమంగా విక్రయించరాదని స్పష్టం చేశారు. ఉల్లంఘిస్తే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, నిర్వాహకులపై ఎక్సైజ్, పోలీస్



శాఖలకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.పంచాయతీల ఆవేదన: "బెల్ట్ షాపుల వల్ల యువత చెడు వ్యసనాలకు బానిసలవుతోంది. సమయపాలన లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మడం వల్ల కుటుంబ కలహాలు పెరిగి, మహిళలకు రక్షణ కరువవుతోంది. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది" అని ఇరు గ్రామాల పాలకవర్గాలు ఆవేదన వ్యక్తం చేశాయి."ప్రశాంత గ్రామాల నిర్మాణం, భావితరాల భవిష్యత్తు రక్షణ కోసమే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం. గ్రామం బాగు కోసం, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయానికి బెల్ట్ షాపుల నిర్వాహకులు, లైసెన్స్ బ్రాందీ షాపుల యజమానులు, గ్రామ ప్రజలంతా సంపూర్ణంగా సహకరించాలి" అని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, ఉప్పల్ పాలకవర్గం విజ్ఞప్తి చేశారు.మద్యం రహిత సమాజ నిర్మాణం దిశగా పంచాయతీలు తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయంపై మహిళా సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "మా పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన నిర్ణయం ఇది" అని మహిళలు సంబరపడుతున్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి

**రాయపర్తి ప్రభాతవార్త మే 6**

జగన్నాధపల్లిలో వైద్య చికిత్స పొందుతున్న మద్దెల వెంకన్నను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అనంతరం పానిష్ తండాలో భూక్య మంగమ్మ మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాలాజీ తండాలో భూటా సింగ్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు.కొండాపురంలో మాజీ గ్రామ అధ్యక్షుడు ఎద్దు బచ్చయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఝాన్సీ రెడ్డి పేరికవేడు గ్రామంలో రఫీ కుమారుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.



కొత్తూరులో శ్రీకాంత్ తల్లి మృతి పట్ల కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే రాయపర్తి గ్రామంలో చందు సాంబరాజు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఆమె, కాట్రపల్లెలో కర్ణే యాకయ్య ,తండ్రి మృతి, కందుకూరి భీమయ్య ,భార్య మృతి పట్ల కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు

## రెండు వాహనాల్లో అక్రమంగా



## తరలిస్తున్న పశువులు పట్టివేత

**.ఆత్మకూరు, ప్రభాతవార్త మే 6**

:ఆత్మకూరు మండలం కటాక్షపూర్ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో రెండు వాహనాల్లో అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలను సీఐ పట్టుకున్నామని తెలిపారు. మొత్తం 21 పశువులను స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను అరెస్ట్ చేశామని.ఉదయం 9:30 గంటల సమయంలో అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించిన వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేయగా 8 పశువులు ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ ఘటనలో యాసిన్ పాషా (22), సలీం (55)లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామనితెలిపారు..అదే విధంగా ఉదయం 10 గంటల సమయంలో మరో వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేయగా 13 గేదె దూడలను వాహనంలో క్రూరంగా కుక్కి తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో తుఫాన్ (34), బొక్క సరయ్య (60)లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. ఇటువంటి అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని సీఐ సంతోష్ తెలిపారు

# కిడ్నీ ఆరోగ్యం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

డాక్టర్ ప్రణీత్ రామ్ నెఫ్రాలజిస్ట్

**మే 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

కిడ్నీ ఆరోగ్యం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ డాక్టర్ ప్రణీత్ రామ్ అన్నారు. స్థానిక హనుమకొండ యశోద హాస్పిటల్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక నెఫ్రాలజీ రంగంలో ఇటీవలి కాలంలో విశేషమైన అభివృద్ధులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా హీమోడియాఫిల్ట్రేషన్, కంటిన్యూయస్ రీనల్ రీప్లేస్మెంట్ థెరపీ (సి ఆర్ ఆర్ టి) కిడ్నీ మార్పిడి, మరియు ఏ బి ఓ అసమాన ట్రాన్స్ప్లాంటేషన్ వంటి విధానాలు చికిత్స ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయి. హీమోడియాఫిల్ట్రేషన్ అనేది డయాలిసిస్లో ఒక ఆధునిక విధానం. ఇది సాధారణ హీమోడయాలిసిస్తో పోలిస్తే రక్తంలోని విషపదార్థాలను మరింత సమర్థవంతంగా తొలగిస్తుంది. దీని వల్ల రోగుల ఆరోగ్య స్థితి మెరుగుపడటంతో పాటు, దీర్ఘకాలిక ఫలితాలు కూడా మెరుగవుతాయి అని అన్నారు. యశోద ఆసుపత్రి, సికింద్రాబాద్లో ఈ సాంకేతికతను అధునాతన పరికరాలతో విజయవంతంగా అమలు చేస్తున్నారు. క్రిటికల్ స్థితిలో ఉన్న రోగుల కోసం ( సి ఆర్ ఆర్ టి ) ( కంటిన్యూస్ రెనాల్ రీప్లేస్మెంట్ థెరపీ ) ముఖ్యమైన చికిత్సగా అవతరించింది. ముఖ్యంగా ఐసీయూలో ఉన్న రోగులకు ఇది నెమ్మదిగా, నిరంతరంగా డయాలిసిస్ అందిస్తూ రక్తపోటు స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. కిడ్నీ మార్పిడి రెనాల్ ట్రాన్స్ ప్లాంటేషన్ రంగంలో గణనీయమైన పురోగతి చోటుచేసుకుంది. ఆధునిక ఇమ్యూనోసప్రెసివ్ మందుల వలన ట్రాన్స్ప్లాంట్ విజయశాతం పెరిగి, రోగులకు దీర్ఘకాలికంగా మెరుగైన జీవన ప్రమాణం లభిస్తోంది. అదనంగా, ( ఏ బి ఓ ) అసమాన ట్రాన్స్ప్లేషన్ ద్వారా భిన్న రక్త గ్రూపు ఉన్న దాతల తో కూడా సురక్షితంగా మార్పిడి చేయగలుగుతున్నారు. ఇది అనేక రోగులకు కొత్త ఆశను కలిగిస్తోంది. సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఈ ఆధునిక విధానాలను సమగ్రంగా అమలు చేస్తూ అనుభవజ్ఞులైన వైద్య బృందంతో అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తోంది. కిడ్నీ కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత మధుమేహం రక్త పోటు వంటి వ్యాధులు ఉన్నవారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే కిడ్నీ వ్యాధులను నియంత్రించడం సాధ్యమవుతుందని అన్నారు. సమయానికి వైద్యం సంప్రదించడం ద్వారా తీవ్రమైన సమస్యలను నియంత్రించవచ్చని డాక్టర్ ప్రణీత్ రామ్ నెఫ్రాలజిస్ట్ అన్నారు



# ఎనుమాముల మార్కెట్ లో రైతు వారోత్సవాల కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి మే6 ప్రభాతవార్త**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ,అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఎనుమాముల మార్కెట్ యార్డులో రైతు వారోత్స వాలను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రైతులకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.జిల్లాలో రైతులు పండించిన పంటలు ముఖ్యంగా కాటన్ మేజ్, చిల్లి,ప్యాడి ఈ నాలుగు పంటలు తెలంగాణలో విరివిగా పడుతుందని, అట్టి పంటలను మనము మార్కెటింగ్ ద్వారా ఎక్స్పోర్ట్ చేసే అవకాశాలు చాలా ఉన్నాయని అన్నారు.కాటన్ కు విదేశాల్లో విపరీతమైన ధర పలుకుతుందని,బ్యాగులు కాకుండా ప్రత్యేక ప్యాకింగ్ లో చేసినట్లయితే మరింతగా నాణ్యత పెరుగుతుందని పేర్కొన్నారు.రైతులకు మార్కెటింగ్,నిల్వ,ధరల సమాచారం,రవాణా సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు.రైతులు తమ పంటలకు సరైన ధరలు పొందేందుకు మార్కెట్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఉపయోగించుకోవాలని సూచించారు.అలాగే రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ద్వారా రైతులు మరింత లాభాలు పొందవచ్చని తెలియజేశారు.మార్కెట్‌లో ఉన్న గిడ్డంగులు,తూకం సదుపాయాలు,బ్యాంకింగ్ సేవలు,ఎఫ్‌పీవోలు, రవాణా సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు. రైతులు తమ పంటలను నేరుగా మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు ఆర్ లక్ష్మణుడు,అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ,లీడర్ బ్యాంక్ అధికారులు రాజు,ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్.మల్లేశం,గ్రేట్. 2 కార్యదర్శి ఎస్.రాము, అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి,చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రియల్ వరంగల్ మాదూరి వేద ప్రకాష్, సంబంధిత అధికారులువ్యాపారులు రైతులు పాల్గొన్నారు.




# ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**వరంగల్ సిటి మే6 ప్రభాతవార్త**




వరంగల్ జిల్లా పరిధిలోని ఏనుమాముల మార్కెట్ లోని ఈవీఎం గోదాంను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల భద్రతా ఏర్పాట్లు,సీసీ కెమెరాల పనితీరు,అగ్ని ప్రమాద నివారణ చర్యలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఉన్నాయా లేదా అని కలెక్టర్ సమీక్షి ంచారు.అలాగే, గోదాంలో విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి భద్రతా చర్యల అమలుపై సూచనలు ఇచ్చారు. కాగా ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత ముఖ్యమని,ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్య రాణి,వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ డి టి రంజిత్, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టిన కౌడగాని రాజేష్ ఖన్నా

**వర్ధన్నపేట/మే 06 ప్రభాత వార్త**





వర్ధన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఛైర్మన్‌గా కౌడగాని రాజేష్ ఖన్నా బుధవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. గతంలో రద్దయిన పాలక వర్గాలను పునరుద్ధరించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు రాజేష్ ఖన్నా తన పదవిని చేపట్టారు. సంఘం సీఈఓ వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఛైర్మన్‌తో పాటు వైస్ ఛైర్మన్ కుల్లా సోమయ్య, డైరెక్టర్లు మహేందర్, బలరాం రావు, లక్ష్మీ ్ర, నర్స య్య, రమేష్, మోతాజి తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన పాలకవర్గాలకు తిరిగి అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ పునరుద్ధరణకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా, పీఏసీఎస్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మోదీ సభను విజయవంతం చేయండి

## బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ సిటి మే6 ప్రభాతవార్త**



మే 10న సికిందరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో మోడీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం బిజెపి నాయకులు బక్కి రంజిత్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ మోదీ సభ దేశ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే సభగా నిలవబోతోందని తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24 డివిజన్ ల నుంచి ప్రతి డివిజన్‌కు కనీసం 1000 మంది కార్యకర్తలు,ప్రజలు భారీగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని మోదీ నాయకత్వానికి తమ మద్దతును చాటాలని,ఈ సభను చారిత్రాత్మకంగా నిలపాలని ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ డివిజన్ ఇంచార్జ్ కూచన క్రాంతి,మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్,సీనియర్ నాయకులు శ్రీ రామోజీ మోహన చారి,పరమేష్, కార్తీక్,నాగరాజు,స్థానిక బిజెపి నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చాపూర్ లో కామ్రేడ్ ఓంకార్ స్తూపం వద్ద శతజయంతి వార్షికోత్సవాల ముగింపు గోడ పత్రికల ఆవిష్కరణ

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనె కుమారస్వామి

**గీసుగొండ ప్రభాతవార్త.**




మే 12 వ తేదీన సాయంత్రం 4 గం ల నుంచి వరంగల్ జిల్లా నర్స ంపేట సిటిజన్ క్లబ్ ఆవరణలో యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత, మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్స వాల ముగింపు బహిరంగ సభ పెద్ద ఎత్తున జరుగుతుంది దీనికి తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి విద్యార్థి,యువత, మహిళా, కార్మిక కర్షక, మేధావులు యంసిపిఐ(యు) శ్రేణులు, కమ్యూనిస్టు ఐక్యత శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలి రావాలని ముద్రించిన గోడ పత్రికల ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గోనె కుమారస్వామి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కనకం సంధ్య, సహాయ కార్యదర్శిసురేష్, డివిజన్ నాయకులు సోమిడీ రవి, బండి బుచ్చయ్య, ఆదినారాయణ పుల్చేరు సుధాకర్ పెండ్యాల మల్లయ్య మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లందలో ఉపాధి హామీ పనుల ఆకస్మిక తనిఖీ

## పనుల్లో నాణ్యత పాటించాలి

## డీఆర్‌డీఏ పీడీ నాగపద్మ

**వర్ధన్నపేట/మే 06 ప్రభాత వార్త**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్) పనుల నాణ్యతను పెంపొందించడమే లక్ష ్యంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి నాగపద్మజ ఇల్లంద గ్రామంలో బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ చెరువులో జరుగుతున్న పనులను, నర్సరీని , ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. గ్రామ చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించిన పీడీ, కూలీలు తవ్వుతున్న పని లోతును కొలిచి చూశారు. పని ప్రదేశంలో రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కూలీలతో ముచ్చటించి, వారికి అందుతున్న సౌకర్యాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, నిబంధనల ప్రకారం పని జరగాలని స్పష్టం చేశారు. మస్టర్ రోల్స్, కొలతల పుస్తకాలు (ఎం.బి.ఎస్) , ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాటిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. నర్సరీలో మొక్కల పెంపకాన్ని పరిశీలించిన ఆమె, మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియను అంచనా వేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కూలీకి , రైతుకు అందాలి. క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి పనుల పురోగతిని వేగవంతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ నాగపద్మజ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేతి సాంబయ్య, ఎంపీడీవో వెంకటరమణ, ఏపీవో నగేష్, గ్రామ కార్యదర్శి శంకరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, ఆశా వర్కర్లు, ఈసీలు, సీసీలు, సీఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దేవాలయంలో చోరి

**మొగుళ్లపల్లి, మే 6, ప్రభాత వార్త:**

మండలంలోని పెద్దకొమటిపల్లి గ్రామ శివారులో గల ఎల్లమ్మ దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి హుండీలో ఉన్న సుమారు ఐదు వేల రూపాయల నగదు అపహరించినట్లు గుడి ఛైర్మన్ మెరుగు బిక్షపతి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మెరుగు బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

# తడిసిన ధాన్యం తక్షణమే మిల్లులకు తరలించాలి

**- అదనపు ట్రక్‌లను ఏర్పాటుచేయాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : అకాల వర్షంవల్ల ఈరోజు తడిసిన ధాన్యం త్వరగా కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ఆందోళనకు గురికావద్దని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. అదనపు కలెక్టర్ బెన్‌షాలోంతో కలిసి సివిల్ సప్లై, వ్యవసాయ, కో ఆపరేటివ్, రవాణా, మార్కెటింగ్, డిఆర్‌డిఎ, మార్క్‌ఫెడ్ తదితర శాఖల అధికారులతో బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ధాన్యంకొనుగోలు పైన అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారంఉదయం కురిసిన అకాలవర్షం వల్ల తడిసిన ధాన్యన్ని వెంటనే కొనుగోలుచేసి రవాణలో ఎలాంటి ఆలస్యం లేకుండా మిల్లింగ్ కి పంపించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రతీకేంద్రానికి ఒక ట్రక్‌ని కేటాయించడం జరిగిందని, ఇంకా అదనంగా కూడా అవసరమైన కేంద్రాలకు ట్రక్‌లను పంపించి ట్యాగ్ చేసిన మిల్లులకు కొనుగోలు అయిన ధాన్యన్ని తరలించాలన్నారు. ధాన్యం దిగుమతిలో మిల్లర్‌లు ఇబ్బందులకు గురి చేయకుండా అధికారులు కూడా ప్రతీ మిల్‌ని పర్యవేక్షణ చేయాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రతీకేంద్రంలో అదనపు టార్పాలిన్ లను సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. ఏఈఓలు ప్రతీ కేంద్రాన్ని విజిట్ చేస్తు, ధాన్యంకొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా ప్రతీరోజూ కేంద్రంలో అందుబాటులో ఉండాలన్నారు. నర్మేట్ట, తరిగొప్పుల మండలాల రైతులకు ఉపయోగ పడేలా అనువైన ప్రదేశంలో రేపు ఒక మొక్కజొన్న కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆ వెంటనే ప్రారంభించాలన్నారు. కొనుగోలు చేసిన మక్కలను నిర్దేశించిన గోదాంలలో భద్రపరచాలన్నారు. ఈ సమావేశంలో డిసిఓ, ఇన్‌చార్జి డిఆర్‌డిఏ, సివిల్ సప్లై డిఎం, మార్కెటింగ్, ఇన్‌చార్జి మార్క్‌ఫెడ్ అధికారి, రవాణ తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

## బమ్మెర పోతన అభివృద్ధి పనులు వేగవంతం కావాలి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో చేపడుతున్న బమ్మెర పోతన స్మారక మందిరం, కాంస్యవిగ్రహం తదితర అభివృద్ధి పనులమీద జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో టూరిజం, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు 14కోట్లతో బమ్మెర గ్రామంలో చేపడుతున్న అక్షరాభ్యాసంహాల్, బమ్మెర పోతన కాంస్యవిగ్రహం, కాంపౌండ్‌వాల్, బమ్మెర పోతన సమాధి, వాల్‌వర్క్స్, లక్కమాంబ ట్యాంక్, ఫీల్డ్ ఛానల్ తదితర వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఏడురోజుల్లో కన్వేన్షన్‌హాల్, అంఫీల్ థియేటర్, ఫుడ్‌కోర్ట్‌కు సంబందించిన డిజైన్‌లని కన్సల్టెన్సీ ద్వారా తెప్పించుకోవాలన్నారు. ఆతరువాత ఆర్ అండ్ బి శాఖవారు డిజైన్ సంబందించిన ఎస్టిమేషన్‌లను పూర్తి చేయాలన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు లక్కమాంబ చెరువుదగ్గర మిగిలిపోయిన లైనింగ్ వర్క్స్‌ని పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులమీద తిరిగి 15రోజుల్లో సమీక్ష ఉంటుందని, అలాగే స్వయంగా బమ్మెర గ్రామాన్ని త్వరలో సందర్శిస్తానని కలెక్టర్ తెలియచేశారు. సమావేశంలో ప్రొఫెసర్ పాండురంగ రావు, ఇన్‌చార్జి టూరిజం అధికారి కోదండరాములు, ఈఈ ఇరిగేషన్ ప్రవీణ్, ఆర్‌అండ్‌బి, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# అదనపుతూకం దోపిడీతో రోడ్డెక్కిన అన్నదాత..!

**- మన్‌పహడ్ వద్ద రెండుగంటలు రాస్తారోకో**



దేవరుప్పుల, మే 6 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలంలోని మన్‌పహాడ్ గ్రామంలోని ఐకెపిధాన్యం కొనుగోలు కేంద్రంలో అదనంగా తూకంవేస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపణతో ఆగ్రహించిన అన్నదాత బుధవారం రోడ్డెక్కారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గతకొన్ని రోజులుగా 7వేలు బస్తాలు రైతులధాన్యాన్ని తూకంవేసి రైస్ మిల్లర్లకు చేరవేశారు. ధాన్యం తూకం బస్తాతో కలిపి గతకొన్ని రోజులుగా 41కేజీ తూకంవేసి కేజీ తరుగుతీసి రైస్ మిల్లులకు పంపారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా బస్తాకు ఒక్కంటికి 42కేజీలు తూకంవేస్తూ రెండు కేజీలు నిర్వాహకులు తరుగు తీస్తున్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తే అది అంతేఅంటూ సెలవిస్తూ సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు. 41కేజీలు తూకం వేస్తే క్వింటాలుకు రెండున్నర కేజీలు తరుగుతీసేది. ప్రస్తుతం 42కేజీలు తూకం వేస్తూ క్వింటాలుకు ఐదుకేజీలు తరుగు తీస్తున్నారని, దీంతో రైతులు క్వింటాలు ధాన్యంతూకం వేస్తే సుమారు రూ.120మేర నష్టపోతున్నారు. దీంతో ఆగ్రహించిన అన్నదాతలు జనగామ సూర్యాపేట రాష్ట్ర రహదారిపై రోడ్డు ఎక్కి బైఠాయించారు. సుమారు రెండు గంటలపాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వీరికి మద్దతుగా దేవరుప్పుల సర్పంచ్ పెద్దికృష్ణమూర్తి ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతులను నష్టపరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రెండుగంటల పాటు రైతులు రోడ్డెక్కి బైఠాయించి అధికారులు వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసినప్పటికీ సంఘటన స్థలానికి సంబంధిత అధికారులు రాకపోవడం నిర్లక్ష్య కొట్టొచ్చినట్టుగా కనిపించింది. దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్‌కుమార్ ఘటనా స్థలానికి వచ్చి ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తవద్దని, ధర్నా విరమించాలని కోరడంతో అక్కడి నుంచి రైతులు పక్కకు తప్పుకున్నారు. కిలోమీటర్ల మేర రాష్ట్ర రహదారిపై అనేక వాహనాలు నిలిచిపోయాయి. నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వటంపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. తాము నష్టపోకుండా చూడాలని అదనపుతూకం దోపిడి మానేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# రైతుసంగ్రామ సభకు తరలిన గులాబీశ్రేణులు



బచ్చన్నపేట, మే 6 ప్రభాతవార్త : వరంగల్ పట్టణంలో నేడు జరగనున్న రైతుసంగ్రామ సభను విజయవంతం చేయడానికి ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం సర్పంచుల ఫోరం మండలం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. సభకుతరలి వెళ్లే వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు రైతువ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి బిఆర్ఎస్ సైనికులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యలపై జరుగుతున్న సభకు మండలం నుండి రైతులు బిఆర్ఎస్ నాయకులు తరలినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు ఎండి ఫిరోజ్, ఆరే రవి, నాయకులు ముసిని రాజు, ఎండి అజీమ్, హరిప్రసాద్, బందారం వినయ్, కుమారస్వామి, తిరుమల్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



### మార్కెట్ యార్డువద్ద ఆర్డీవో వాహనం అడ్డుకున్నరైతులు





జనగామ, మే 6 ప్రభాతవార్త : ధాన్యం కొనుగోళ్లలో తీవ్రజాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ జనగామ మార్కెట్‌యార్డు వద్ద బుధవారం రైతులు ఆర్డీవో గోపిరాం వాహనాన్ని అడ్డుకున్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని రైతులు డిమాండ్‌చేశారు. దీంతో రైతుల తీరుపై ఆర్డీవో గోపిరాం ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసమే అధికారులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. మార్కెట్‌లో పేరుకుపోయిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని రైతులకు హామీ ఇచ్చారు. అయితే పలువురు రైతులు కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. మార్కెట్‌లో రోజురోజుకూ ధాన్యం నిల్వలు పెరుగుతున్నా సరైన చర్యలు కనిపించడం లేదని విమర్శించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని రైతులను సముదాయించారు. అధికారుల హామీతో ఉద్రిక్త పరిస్థితి సద్దుమణిగింది.


### టోకెన్ పద్ధతిని అమలుచేయాలి



నర్మెట, మే 6 ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలులో టోకెన్‌పద్ధతిని అమలు చేయాలని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. నర్మెట మండలంలోని బొమ్మకూరు ఐకెపి ధాన్యంకొనుగోలు సెంటర్‌ను బుధవారం ఆకస్మికతనిఖీ చేసిన ఆయన రికార్డులను రైతులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. త్వరగా కాంటాలు నిర్వహించి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. లారీ యజమానులు ఇబ్బందులకు గురిచేస్తే తనదృష్టికి తీసుకురావాలని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. టార్పాలిన్లు, గన్నిబ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యంకొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని, రైతులకు ఇబ్బంది కలిగించవద్దని నిర్వాహకులకు సూచించారు.

### పీఏసీఎస్ పదవులు మళ్లీ పునరుద్ధరణ

**- బాధ్యతలు చేపట్టిన పులిగిల్ల పూర్ణచందర్**



బచ్చన్నపేట, మే 6 ప్రభాతవార్త : హైకోర్టు ఉత్తర్వుల మేరకు పిఎసిఎస్ పదవులు మళ్లీ పునరుద్ధరించబడ్డాయి. ఈ నేపథ్యంలో పిఎసిఎస్ చైర్మన్‌గా పులిగిల్ల పూర్ణచందర్ బుధవారం తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు డైరెక్టర్లు కూడా తమతమ పదవులను చేపట్టారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ మాట్లాడుతూ కోర్టుతీర్పుతో న్యాయం జరిగిందని, రైతులకు మరింత సేవచేసేందుకు కృషిచేస్తామని తెలిపారు. సమాఖ్య అభివృద్ధి, రైతులసంక్షేమం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డైరెక్టర్లు కూడా మాట్లాడుతూ పిఎసిఎస్ ద్వారా రైతులకు అందించే సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా కృషి చేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, సభ్యులు పాల్గొని పూర్ణచందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా విఫలం

నల్లబెల్లి, మే 6, ప్రభాతవార్త

రైతు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలుతో పాటు గోడౌన్లలో దిగుమతి చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. బుధవారం నల్లబెల్లి మార్కెట్ సెంటర్‌లో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకపక్క వాహనాలు సమకూర్చే కాంట్రాక్టర్ కు టెండర్ దక్కినప్పటికీ ఏప్రిల్ 23 నుంచి 30 తారీఖు లోపు ప్రభుత్వ అధికారుల హామీ మీద వాహనాలు సమకూర్చినప్పటికీ సదర్ కాంట్రాక్టర్కు అగ్రిమెంట్ పేపర్లు ఇవ్వకపోవడం వలన వాహనాలను సమకూర్చడం లేదని దీంతో రైతులే స్వచ్ఛందంగా వాహనాలను మాట్లాడుకుని



దాన్ని బస్తాలతో వచ్చినప్పటికీ గోడౌన్లలో ఖాళీ స్థలం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. నిన్నటి నుంచి మండల కేంద్రంలోని సొసైటీ గోడౌన్లో కూడా దిగుమతి చేసినప్పటికీ, దిగుమతి చేయడానికి హమాలీలు నిరాకరించారన్నారు. హమాలీలకు ఇవ్వవలసిన కూలీ డబ్బులు ఇచ్చేది ఎవరని హమాలీలు ప్రశ్నిస్తూ షట్టర్లు కిందికి గుంజి ఇళ్లలోకి వెళ్లారు. స్థానిక ఎస్సై ఎమ్మార్వో సాయంత్రం బస్తాల దిగుపతి లెక్క చెప్తే డబ్బులు ఇప్పిస్తామని చెప్పినప్పటికీ హమాలీలు వినలేదు మాకు డబ్బులు ఇవ్వడానికి ఎవరో ఒకరు డబ్బులకు హామీ ఇస్తే తప్ప బస్తాలు దించేది లేదంటూ వెళ్లిపోయారు. దీనితో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఒకపక్క వాతావరణంలో మార్పులు వచ్చి వరుస సూచన ఉన్నట్టు వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వము హనుమకొండలో రైతు మేళా పెట్టి సంబరాలు చేసుకుంటున్నది కానీ రైతాంగం యొక్క ధాన్యం పరిస్థితి పరిస్థితి గురించి ప్రభుత్వ అధికారులు కానీ ప్రభుత్వం కానీ స్థానిక ఎమ్మెల్యే కానీ ప్రత్యేకంగా శ్రద్ధ చూపినట్టు కనబడటం లేదన్నారు. ఇంత జరుగుతున్నా ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే, మార్కెట్ కేంద్రాలను తనిఖీ చేసి తగిన సూచనలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం అంటూ విమర్శించారు.

# అన్నదాతలను పట్టించుకోని పాలకులు

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త

గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో మక్కలు కంటాలు కాక పోవడం వల్ల మక్కలు పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు. బుధవారం పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో మక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రబీ సీజన్ లో వరంగల్ జిల్లాలో లక్షా ఇరువది ఐదు వేల ఎకరాల్లో మక్కాజొన్న పంటను రైతాంగం సాగుచేశారని పండిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ముందుచూపు లేకపోవడం వల్ల



రైతులు మార్కెట్ కు మక్కలు తీసుకు వచ్చి కాంటకాక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, కంటా అయిన తరువాత కూడా లోడింగ్ అయేవరకు రైతులను బాధ్యులను చేయడం దారుణమణి అన్నారు. ఈ రబీ సీజన్ లో ఎకరాకు నలుబది క్వింటాళ్లకు పైగా దిగుబడులు వచ్చాయని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎకరాకు 26క్వింటాలు మాత్రమె కొనుగోళ్లు చేస్తుండడం వల్ల మిగిలిన ముక్కలు ప్రవేటు కొనుగోలుదారులకు తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి రైతులకు ఎదురవుతున్నాయని, పండిన పంట మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైతులు ఇబ్బంది పడకుండా మొత్తం మార్కెట్లో ఉన్న ముక్కలను వెంటనే కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమార స్వామి, నమిండ్ల స్వామి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నర్సంపేట 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, నాయకులు మోగులోజు శారద్జ. మలహాల్ రావు,అన్వర్, బాలకృష్ణ, అనిల్, లక్క రాజ్జు. నరసింహ రాములు, ఉంద్రతి వెంకన్న, గజ్జెలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తికి తీవ్ర గాయాలు

నల్లబెల్లి, మే 6, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బోల్లోనిపల్లి సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. శ్యామ్‌పేట మండలం గంగిరేనిగూడెం గ్రామానికి చెందిన మాలోతు సమ్మయ్య మల్లంపల్లి వైపుగా వెళుతూ టూవిలర్ అదుపుతప్పి క్రింద పడగా తలకు తీవ్ర గాయమైంది. దీంతో 108 వాహనంలో ములుగు గవర్నమెంట్ ఆసుపత్రికి తరళించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



మండలంలోని లక్నేపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్ కుమార్, లక్నేపల్లి గ్రామ సర్పంచ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఐలోని రజిత అశోక్, రామవరం సర్పంచ్, నర్సంపేట మండలం కార్యదర్శి ఎర్రం అనిత మోహన్, ఉప సర్పంచ్లు గాదం రాజకుమార్, ఆత్మకూరి శ్రీనివాస్, వార్డు సభ్యులు రాజులపాటి రాజమ్మ సూరయ్య, పరచకపు సంతోష్, కత్తి భూలక్ష్మి విక్రమ్, సి ఓ పిండి శ్రీనివాస్, కత్తి రాజు, ఒర్రంకి వెంకటేశ్వర్లు, తోట అనిల్, గోడిశాల సురేష్, సూదుల మహేందర్, లింగాల వీరన్న, లింగాల సుమన్ ,.సూదుల సుమన్, పుల్లల మాధవరెడ్డి,భోజ రాము సుబ్బారావు, ఐకెపి సభ్యులు పాల్గొన్నారు.

## పాకాలను సందర్శించిన బిట్స్ చిన్నారులు




నర్సంపేట, మే 6, ప్రభాతవార్త

పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్, అక్షర దిస్కూల్ విద్యార్థులు బుధవారం నియోజకవర్గ పరిధిలోని పాఖాల సరస్సు ను సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు పాఖాల యొక్క విశిష్టతను, చారిత్రిక నేపథ్యాన్ని వివరించారు. అంతేగాకుండా పిల్లలు పలు ప్రదేశాలను తిరిగి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పార్కులో ఆటపాటలతో కాలక్షేపం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆర్.జ్యోతి, అక్షరదిస్కూల్ ప్రిన్సిపాల్ జీ.భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఆర్టీసికి బస్టాండుకు శంకర్‌గౌడ్ నామకరణం చేయాలి

నర్సంపేట, మే 6, ప్రభాతవార్త



40వేల మంది కార్మికుల కలను నెరవేర్చడం కోసం తాను అగ్నికి ఆహుతైన మహోన్నత వ్యక్తి కోల శంకర్‌గౌడ్ పేరును నర్సంపేట బస్టాండు ప్రాంగణంకు పెట్టడంతో పాటు శంకర్‌గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని టీజీఎస్ఆర్టీసీ తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కిరణ్ ఆధ్వర్యంలో ఆర్టీసి డీఎం వేణుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి కార్మికుల కళను నెరవేర్చి తాను అగ్నాతంలోకి వెళ్లిపోయిన మహోన్నత వ్యక్తి శంకర్‌గౌడ్ అని, అలాంటి వ్యక్తి పేరును నర్సంపేట బస్టాండుకు పెట్టాలని ఆయన అధికారులను కోరారు.




## శివాలయాన్ని ద్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఖానాపురం, మే 6, ప్రభాతవార్త

కాకతీయుల కళాసంపద, వందల సంవత్సరాల చరిత్ర కలిగిన అభివృద్ధి పేరుతో ద్వంసం చేసి వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో కాకతీయుల చరిత్ర కలిగిన శివాలయాన్ని కాంట్రాక్టర్లు వారి లాభాల కోసమే విద్వంసం చేశారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఆలయ విద్వంసంపైన దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ విచారణ చేపించాలని అన్నారు. పురాతన ఆలయాలను తొలగిస్తుంటే ఆర్కియాలజీ డిపార్టమెంట్ వారు ఏం చేస్తున్నారని వీటిని పునర్‌నిర్మాణం చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామినాయక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, తిరుపతిరెడ్డి, వల్లెపు శ్రీను, ముద్దంగుల సంపత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని పునర్‌నిర్మాణం చేపట్టకుంటే ఆందోళన చేపడుతాం



ఖానాపురం, మే 6, ప్రభాతవార్త

వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కాకతీయుల కాలం నాటి శివాలయాన్ని కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని యెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో ఆలయం కూల్చివేసిన ప్రాంతాన్ని బుధవారం మండల బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ ఇటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో పురాతన శివాలయాన్ని కూల్చివేయడం హిందు సమాజంపై జరిగిన దాడి అని అన్నారు. పురాతన ఆలయాలను కూల్చివేస్తుంటే పురావస్తు శాఖ దేవాదాయ శాఖ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఆలయాన్ని కూల్చిన చోటనే అదే శిల్పకళతో శివాలయాన్ని పునర్‌నిర్మించాలని అన్నారు. ఈ కార్యమ్రంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాదారపు అశోక్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని పునర్‌నిర్మిస్తాం: ఎమ్మెల్యే

ఖానాపురం, మే 6, ప్రభాతవార్త



శివాలయాన్ని త్వరలోనే పునర్నిర్మిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో శివాలయాన్ని కూల్చివేసిన ప్రాంతాన్ని బుధవారం కలెక్టర్ సత్యశారదతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ఎవరు కావాలని చేసిన పనికాదన్నారు. ఆర్కియాలజిస్టు డిపార్టుమెంట్‌తో చర్చించి ఇదే శిల్పకళతో శివాలయాన్ని పునర్‌నిర్మిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, కాంగ్రెస్ నాయకులు పెండెం రామానంద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం, మే 6, ప్రభాత వార్త**

గణపురం రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యయమని రైతులు ఐక్యంగా ఉంటేనే లాభసాటి వ్యవసాయం చేయొచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని చెల్పూరు రైతు వేదికలో!! సహకార భావం - రైతు బలం, ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ




రైతు సింగిల్ గా ఉంటే సరైన సమయానికి సరైన ఆలోచన రాకపోవచ్చన్నారు. రైతులందరూ సమిష్టిగా ఉంటే ఒకరి ఆలోచన మరొకరికి పంచే అవకాశం ఉంటుందని, ఇలాంటి పరిస్థితులకనుగుణంగా వ్యవసాయం చేస్తే అందరికీ ప్రయోజనం ఉంటుందన్నారు. రైతు శక్తి ఎంతో గొప్పదని, రైతుల ఐక్యతతోనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని పేర్కొన్నారు. సహకార సంఘాల బలోపేతం, రైతుల ఐక్యత, ఎఫ్‌పీఓల ద్వారా సమిష్టి మార్కెటింగ్, ఆధునిక వ్యవసాయ పద్ధతుల వినియోగం ద్వారా రైతులు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, పీఏసీఎస్ చైర్మన్లు, గండ్ర సత్యనారాయణ రెడ్డి, కన్నెబోయిన కుమార్ యాదవ్, సర్పంచ్ కావటి రజిత రవీందర్, ఉప సర్పంచ్ మలహల్రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య పాల్గొన్నారు.




## గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి

**పేద మధ్య తరగతి ప్రజల పైన పెనుబారం మోపిన మోది**

**జిల్లా కేంద్రం లో సీపీఐ నిరసన**

**పెరిగిన ధరల పైన కేంద్ర ప్రభుత్వం స్పందించాలి**

**సోతుకు.ప్రవీణ్ కుమార్ సిపిఐ నగర కార్యదర్శి**

**భూపాలపల్లి టౌన్, మే 06, ప్రభాతవార్త:**




భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నగర కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయాయి సరికి పేద మధ్యతరగతి ప్రజల పైన పెద్ద ఎత్తున భారం మోపిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్నడు లేనివిధంగా కమర్షియల్ సిలిండర్ ధర 950 రూపాయలు పెంచడం సిగ్గుచేటు అని అన్నారు. కమర్షియల్ సిలిండర్ ధర 3500 చేరుకుందని ఈ భారం పేద ప్రజల పైన పడుతుందని తెలిపారు. పెట్రోల్ డీజిల్ ధరలను అదుపు చేయకుండా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్నామని తెలిపారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా పట్టణ కేంద్రంలో ఆందోళన పోరాటాలు జరుగుతున్నాయని అన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు నిత్యావసరాలు ధరలు పెద్ద ఎత్తున పెరుగుతున్నాయని అన్నారు. ఒకప్పుడు టిఫిన్ 30 రూపాయలు ఉంటే గ్యాస్ ధరలు పెరిగాయని 50 రూపాయలు తీసుకుంటున్నారని, పెద్ద హోటల్లో అయితే జీఎస్టీ, పెరిగిన గ్యాస్ ధర పేరు మీద పెద్ద ఎత్తున వసూలు చేస్తున్నారని తెలిపారు. వెంటనే నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, బూడిద తిరుపతి,ఎండి యాకుబ్ పాషా, గోలి లావణ్య, పల్లెల రజిత, పొనగంటి లావణ్య, గద్దం సరూప, గంప రాజు, సమ్మయ్య, గోనాల తిరుపతి, కుమార్,పాండవుల తిరుపతి, ధరావత్, చిట్యాల పద్మ తదితరులు పాల్గొన్నారు..

## గణపురం మండలంలో అకాల వర్షం బీభత్సం

**కల్లాల వద్ద ఆరబోసిన వందల క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్ద**

**గణపురం, మే 6, ప్రభాత వార్త**



గణపురం మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోతలు పూర్తిచేసి కల్లాల వద్ద ఆరబోసిన వందల క్వింటాళ్ల వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది.మండలంలోని 17 గ్రామ పంచాయతీలలోని వివిధ గ్రామాలలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పండించిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టేందుకు కల్లాల వద్ద ఆరబోశారు. అయితే ఒక్కసారిగా వాతావరణం మారి, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో ధాన్యమంతా నీట మునిగింది. టార్పాలిన్లు కప్పేలోపే ధాన్యం మొత్తం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కష్టం అంతా వృధా అయిందిఎకరాకు 30 వేలు పెట్టుబడి పెట్టి పంట పండించాం. కోత, పూర్తయ్యి అమ్ముదామనుకునే లోపే వాన దెబ్బకొట్టింది. తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు కొనరు. కొన్నా తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తారు తడిసిన ధాన్యాన్ని తేమ శాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, అకాల వర్షాలకు శాశ్వత పరిష్కారంగా ప్రతి గ్రామంలో పక్కా కల్లాల షెడ్లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.ప్రస్తుతం రైతులు తడిసిన ధాన్యాన్ని ఎండలో ఆరబెట్టే పనిలో నిమగ్నమయ్యారు.

## ప్రమాదాల నివారణ కోసం విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

**డివిజన్ ఇంజనీర్ పాపిరెడ్డి**

**చిట్యాల, మే 6 ప్రభాతవార్త:**

విద్యుత్తు ప్రమాదాల నివారణ కోసం విద్యుత్తు వినియోదారులు సహకరించాలని భూపాలపల్లి డివిజన్ ఇంజనీర్ పాపిరెడ్డి, టెక్నికల్ అండ్ సేఫ్టీ అధికారి జగదీష్ లు కోరారు. విద్యుత్తు భద్రత వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో చిట్యాల అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ పి సుందర్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విద్యుత్తు శాఖ అధికారి పాపిరెడ్డి, టెక్నికల్ అండ్ సేఫ్టీ ఆఫీసర్ , జగదీష్ లు హాజరై మాట్లాడారు.మే నెల 1 నుండి 7 వరకు విద్యుత్ శాఖ భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. సబ్ స్టేషన్ నుండి ఎల్ సి పూర్తిస్థాయిలో అనుమతి పొందిన అనంతరం సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఏ ఈ మాణిదీప్, టేకుమట్ల, సబ్ ఇంజనీర్స్ మూడు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.



## అకాల వర్షంతో నిలిచిన అంత్య పుష్కరాల పనులు

**కాళేశ్వరంలో ఆగని ఇబ్బందులు....!**

**తడిసి ముద్దైన వందలాది సిమెంట్ బస్తాలు..**

**బురదమయమైన రోడ్లతో నిలిచిన యంత్రాలు..**

**జిల్లా కలెక్టర్ డెడ్‌లైన్ లోపు పనులు పూర్తయ్యేనా...?**

**మహాదేవపూర్, మే 6, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఈ అకాల వర్షం కారణంగా మే 21 నుండి జూన్ 1 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సరస్వతి అంత్య పుష్కరాల పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.వృధాగా మారిన నిర్మాణ సామాగ్రి...సరస్వతి ఘాట్ వద్ద జరుగుతున్న నిర్మాణ పనుల కోసం కాంట్రాక్టర్లు వందలాది సిమెంట్ బస్తాలను తెప్పించి నిల్వ చేశారు. అయితే, వర్షం ధాటికి సరైన రక్షణ లేకపోవడంతో ఆ బస్తాలన్నీ తడిసి ముద్దయ్యాయి. దీంతో భారీ మొత్తంలో నిర్మాణ సామాగ్రి వృధా కావడమే కాకుండా, పనుల వేగం ఒక్కసారిగా మందగించింది.స్తంభించిన రోడ్డు పనులు...ఆదిముక్తీశ్వర ఆలయం నుండి సరస్వతి ఘాట్ వరకు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న బిటీ (తీగి) రోడ్డు పనులకు వర్షం బ్రేక్ వేసింది. కురిసిన వర్షానికి రోడ్డంతా బురదమయంగా మారడంతో భారీ యంత్రాలు కదలలేని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రహదారి అధ్వానంగా ఉండటంతో పనులు ముందుకు సాగడం లేదు.అధికారులకు సవాల్‌గా మారిన మే 15 గడువు...ఇటీవల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పనులను సమీక్షి స్తూ, ఈనెల 15వ తేదీలోపు అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు అల్టిమేటం జారీ చేశారు. పుష్కరాలకు సమయం దగ్గర పడుతుండటం, మధ్యలో వర్షం అడ్డంకిగా మారడంతో నిర్దేశ గడువులోగా పనులు పూర్తి చేయడం అధికారులకు పెను సవాల్‌గా మారింది. స్థానికుల ఆందోళన... పుష్కరాలకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు



కల్పించడంలో జాప్యం జరుగుతుండటంపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు వారాల్లో పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, కాంట్రాక్టర్లు అదనపు సిబ్బందిని కేటాయించి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## కేటిపిపిలో అర్ధరాత్రి అకాల వర్షం

**గణపురం, మే 6, ప్రభాత వార్త**

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో అర్ధరాత్రి 12 గంటల నుంచి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు పిడుగులతో కుండపోత వర్షం, మండు వేసవిలో అర్ధరాత్రి వేళ భారీ వర్షం మండు వేసవిలో ఎండలు మండిపోతున్న వేళ అర్ధరాత్రి ఈదురు గాలులతో కేటిపిపి జెన్కో లోని బూడిద తో ప్లాంట్ అంత బూడిద తో నిండి పోయింది.కాలనీ లోనివాసం ఉంటున్న వారంతా ఉరుములతో మెరుపులతో కూడిన వర్షానికి బయ భ్రాంతులకు గురయ్యారు, నైట్ డ్యూటీలో ఉన్న కార్మికులంతా ఒక్కసారిగా అకాల వర్షానికి వీధుల నుంచి కార్మికుల షెడ్ క్యాబిన్ లోకి అరుగులు తీశారు, వాతావరణం మారిపోయి ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం ప్రారంభమైంది.అర్ధరాత్రి వేళ హఠాత్తుగా కురిసిన భారీ వర్షానికి ప్రజలు నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచారు. గంటల తరబడి ఎడతెరిపి లేకుండా వర్షం కురవటం జరిగింది.వేసవిలో అర్ధరాత్రి అకాల వర్షంవేసవి తాపానికి ఉపశమనం కలిగించినా, పిడుగుల మోతతో కూడిన వర్షం కావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ట, నవగ్రహాల పునప్రతిష్ట

**-ప్రత్యేక పూజలు**

**నిర్వహించిన ఎమ్మెల్యే కనకయ్య**

గార్ల,మే6,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని పుట్టకోట శ్రీకోదండ రామచంద్రస్వామి దేవాలయంలో ద్వారా పాలకులు, గరుడ అళ్వారులు, బలిపీఠ, శిఖర కలశాల ప్రతిష్ట, నవగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, వేద పండితులు, గ్రామస్థుల సమక్షంలో విగ్రహాల ప్రతిష్ట, నవ గ్రహాల పునప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కందూరి లక్ష్మీనారాయణచార్యులు, వేద పండితులు చల్లా శ్రీరామశాస్త్రి బృందం వేద మంత్రోచ్ఛరణలతో ఉదయం 7గంటల నుండి సన్నాయి మేళతాలాల నడుమ ప్రముఖులు, భక్తులు, గ్రామస్థులు ప్రతిష్ట గుంతలలో ముత్యం, పగడం, బంగారం, నవదాన్యాలతో గర్భిన్యాసం భక్తిశ్రద్ధలతో నిష్టగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటి చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యంత్ర మూర్తుల ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం, పూర్ణాహుతి, ఆశీర్వచనం నిష్టగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి లక్ష్మీనర్సయ్య, నాగేశ్వరరావు, ఐలయ్య, అనిల్, బుచ్చయ్య, కోటేష్, జరినాబేగం, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్, నారాయణ, వేద పండితులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

మహబూబాబాద్ టౌన్,మే6,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కోర్టులో ముఖ్య పరిపాలన అధికారి క్రాంతి కుమార్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం జిల్లా కోర్టు జడ్జి, సహ ఉద్యోగులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఖమ్మం నుండి పదోన్నతిపై చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా మహబూబాబాద్‌కోర్టులో మూడున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కోర్టుకు బదిలీపై వెళ్లారు. జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి, సీనియర్ సివిల్ జడ్జి శాలిని, జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ జడ్జి కృష్ణతేజ్, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనిత, స్వరూపరాణి, అహ్మద్ ఖాన్, శ్రీనివాస్, వీరునాయక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి పాటించండి

**నేల సారవంతత పెరుగుతుంది**

**వ్యవసాయ అధికారి బి. సరిత**

మరిపెడ, మే 6:(ప్రభాత వార్త)



మరిపెడ మండలం గిరిపురం గ్రామ రైతు వేదికలో ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి అధ్యక్షతన రైతుల ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి బి. సరిత మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దీని ద్వారా నేల సారవంతత పెరిగి దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు.యూరియా వినియోగం తగ్గించి, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్స హించాలని ఆమె పేర్కొన్నారు. రైతులకు పంటల సాగు పద్దతులు, నేల ఆరోగ్యం మెరుగుపరచడం, సేంద్రీయ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. నిరంతరం ఒకే పంట సాగు చేయడం వల్ల నేలలో పోషకాలు తగ్గిపోతాయని, పంట మార్పిడి ద్వారా ఆ లోటును భర్తీ చేయవచ్చని వివరించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఏడీఏ విజయచంద్ర మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ పద్దతుల్లో సాగు చేయాలని కోరారు. పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆర్ఎం ఆగ్రోస్ వెంకన్న, కే. లక్ష్మీ మదేవి రెడ్డి (పిఎసిఎస్ కాంపల్లి చైర్పర్సన్), వివిధ మండలాల వ్యవసాయ అధికారులు నరసింహ, భాస్కర్, అనిల్, వాహిని, గుండెపూడి, ఏఈఓ సైదమ్మతో పాటు రైతులు పాల్గొన్నారు.

## గండి విష్ణు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యా నాయక్

మరిపెడ, మే 6 (ప్రభాత వార్త):



మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన టీవీ5 విలేఖరి గండి విష్ణు గారి తల్లి గండి వెంకటమ్మ ఇటీవల కన్నుమూశారు. ఈ నేపథ్యంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డి.ఎస్ రెడ్యా నాయక్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గండి విష్ణు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గుగులోతు బిందు, తాళ్లపల్లి శ్రీను, ప్రతాప రెడ్డి, తాళ్లపల్లి రఘు, గండి అంబరీష్, గండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణ కోసం విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

**డివిజన్ ఇంజనీర్ పాపిరెడ్డి**

చిట్యాల, మే 6 ప్రభాతవార్త:

విద్యుత్తు ప్రమాదాల నివారణ కోసం విద్యుత్తు వినియోదారులు సహకరించాలని భూపాలపల్లి డివిజన్ ఇంజనీర్ పాపిరెడ్డి, టెక్నికల్ అండ్ సేఫ్టీ అధికారి జగదీష్ లు కోరారు. విద్యుత్తు భద్రత వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో చిట్యాల అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ పి సుందర్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విద్యుత్తు శాఖ అధికారి పాపిరెడ్డి, టెక్నికల్ అండ్ సేఫ్టీ ఆఫీసర్ , జగదీష్ లు హాజరై మాట్లాడారు.మే నెల 1 నుండి 7 వరకు విద్యుత్ శాఖ భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. సబ్ స్టేషన్ నుండి ఎల్ సి పూర్తిస్థాయిలో అనుమతి పొందిన అనంతరం సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఏ ఈ మాణిదీప్, టేకుమట్ల, సబ్ ఇంజనీర్స్ మూడు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

గార్ల,మే6,ప్రభాతవార్త:



ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పాలన చేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండల పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మండ రజితరవి ఇందిరమ్మ ఇళ్లును సొసైటి చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్, నాయకులతో కలిసి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించి గృహప్రవేశం చేయించారు. మధ్య దళారుల చేతిలో రైతు నష్టపోకుండా రైతును ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పుట్టకోట శ్రీకోదండరామచంద్ర స్వామి ఆలయం వద్ద విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మోతిలాల్, రాంసింగ్‌నాయక్, వీరన్న, వీర్య, ఉప సర్పంచ్ జరీనాబేగం, నాయకులు కృష్ణగౌడ్, యాకుబ్‌పాషా, బాబులాల్, శ్రీను, శంషాద్‌బేగం, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జీవో 98ని రద్దుచేయాలని కేటీఆర్‌కు వినతి

గార్ల,మే6,ప్రభాతవార్త:



మున్నేరు టు పాలేరు లింక్ కెనాల్ నిర్మాణంతో గార్ల మండల ప్రజలు, రైతులకు సాగు, త్రాగునీటికి ముప్పు వాటిల్లనుందని వెంటనే జీవో నెంబర్ 98రద్దుకు కృషిచేయాలని గార్ల మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, బుడిగె మురళి, బాలునాయక్, వంటిలు కేటీఆర్‌ను కోరారు. బుధవారం మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ ఆధ్వర్యంలో మాజీ ఎంపి కవిత, మాజీ జెడ్పిచైర్పర్సన్ ఆంగోతు బిందు లతో కలిసి వరంగల్‌కు వచ్చిన కేటీఆర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. మున్నేరు టు పాలేరు లింక్ కెనాల్ నిర్మాణంతో నీరు తరలిపోయి మండలంలో వేలాది ఎకరాల సాగుభూమి బీడుగా మారే ప్రమాదం ఉందని, స్థానిక భూగర్భ జలమట్టం పడిపోవడమే కాక రైతుల జీవనోపాధికి గొడ్డలిపెట్టువంటిదని 98జీవో రద్దుకు కృషిచేసి రైతులను ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేటీఆర్ సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు.

## సొసైటి చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టిన వల్లమూడి

గార్ల,మే6,ప్రభాతవార్త:



రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గార్ల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా వల్లమూడి దుర్గాప్రసాద్ బుధవారం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో తిరిగి పదవి బాధ్యతలు చేపట్టారు. రైతు అభ్యున్నతియే కాకుండా సహకారా సంఘం అభివృద్దికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు, సీతంపేట సర్పంచ్ వీర్య, చిన్నబంజర సర్పంచ్ మోతిలాల్, మర్రిగూడెం సర్పంచ్ రాంసింగ్ నాయక్, యాకుబ్‌పాషా, బాబులాల్, యాకుబ్‌పాషా, నాగేశ్వరరావు, శ్రీను, రవి, ఇబ్రహీం, భద్రు తదితరులు ఉన్నారు.

## నూతన కమిషనర్‌కు బిఆర్ఎస్ కౌన్సిలర్ల సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా డి. శ్రీనివాస్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు మున్సిపల్ కార్యాలయంలో ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, బిఆర్ఎస్ నాయకులు పూదరి సుధాకర్ గౌడ్, జక్కని బాబు, బంగారు కాళ్ల కిషోర్, మొహమ్మద్ జావిద్, దివకొండ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను సన్మానించిన మార్కెట్ పాలకవర్గం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారము కార్యక్రమములో భాగముగా బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటి, ఇబ్రహీంపట్నం నందు సమావేశం ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయం మార్కెటింగ్ శాఖ తరుపున చేస్తున్న కార్యక్రమాలు రైతు బంధు, రైతు భీమా కొనుగోలు కేంద్రాలకు పరికరాల పంపిణీ గురించి క్లుప్తముగా మార్కెట్ కమిటీ వైస్



చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి వివరించారు. అనంతరం రైతులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాల మూడు నెలలు కావస్తున్న సందర్భంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి నీరటి సురేందర్, పాలకవర్గ సభ్యులు చిట్యాల భూమారెడ్డి, భూస రాజేశ్వర్, రాగుల గణేష్, దామెర శ్రీనివాస్, గుమ్మల రమేష్ , రైతులు పాల్గొన్నారు.

## వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడికి సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ను కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ బుధవారం పట్టణంలోని జువ్వాడి భవన్ లో సన్మాన్నిచారు. ఈసందర్భంగా జువ్వాడి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షిన్నచారు. ఈకార్యక్రమలో ఆత్మకూర్ మాల సంఘం అధ్యక్షులు పసుల సుమన్ తదితరులు ఉన్నారు.



## మహాసభలను జయప్రదం చేయాలి

నెల్లికుదురు మే6 ప్రభాతవార్త:

ఈనెల 11 నుండి 13 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరుగు ఏఐయుకేఎస్ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న పిలుపునిచ్చారు



బుధవారం మండలంలోని ఆలేరు గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎరువులు విత్తనాలు పురుగుమందుల కల్తీ వల్ల రైతు కుదేలు అవుతున్నాడని అన్నారు అంతర్జాతీయ స్థాయిలో రైతాంగం పై కార్పొరేట్ శక్తుల కుట్ర జరుగుతుందని వాటిని అడ్డుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి అని అన్నారు ప్రభుత్వాలు కార్పొరేటర్ శక్తులకు సబ్సిడీలు రాయితీలు ఇస్తూ పేద రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు రైతులను రాజును చేస్తామన్న ప్రభుత్వాలు ధనికులను ఇంకా ధనికులుగా మారుస్తున్నాయని పేదవాడు పేదవానిగానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈర్ల వెంకన్న, కావటి రమేష్, అమంద వెంకన్న, మల్లయ్య, కొమురయ్య, శ్రీకాంత్, రమేష్ తదితరులు ఉన్నారు

## మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా శ్రీరాం నియామకంపై హర్షం

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం.



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** తెలగాణ రాష్ట్ర మున్నూరు కాపు కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా బొమ్మ శ్రీరాం చక్రవర్తి నియామకం పట్ల మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పట్టణంలో స్థానిక విలేకరులతో జెట్టి లింగం మాట్లాడుతూ.. బొమ్మ శ్రీరాం చక్రవర్తి తన తండ్రి ,మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు అడుగు జాడల్లో నడుస్తూ సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న చురుకైన నాయకుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తి ని రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న మున్నూరు కాపులకు సంబంధించిన కో ఆపరేటివ్ కార్పొరేషన్ కు చైర్మన్ గా నియమించడం హర్షణీయమని, నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



హైకోర్టు ఉత్తర్వుల మేరకు మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ గా కొమిరెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో చైర్మన్ లను తొలగించడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు హైకోర్టు సింగిల్ విండో పాలకవర్గం ఎన్నికలు నిర్వహించే వరకు పాత చైర్మన్లకే బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా హై కోర్ట్ ఆదేశాల మేరకు సింగిల్ విండో చైర్మన్ గా తిరుపతిరెడ్డి బాధ్యతలు చేపట్టారు.

# తొర్రూరు వార్త

## కూలీల పని దినాలు పెరిగేలా చూడాలి

### డిఆర్డివో పిడి మధుసూదన రాజు

నెల్లికుదురు మే 6 ప్రభాతవార్త:

గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీల పని దినాలు పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ పిడి మధుసూధన రాజు అన్నారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు



పంచాయతీ కార్యదర్శులు ఈజిఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు జనాభా గణాలలో ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు నేటికీ గ్రామాలలో ఇంకా టాయిలెట్స్ లేనివారు సంబంధిత గ్రామపంచాయతీలలో దరఖాస్తులు చేసుకున్నట్లయితే వారికి మంజూరు ఇప్పించడం జరుగుతుందన్నారు ఈజీఎస్ ద్వారా అందుబాటులో ఉన్న వివో భవనాలు గ్రామపంచాయతీ భవనాలు సిసి రోడ్లు ఇతర పనులను సద్వినియోగపరుచుకోవాలని సర్పంచులకు కార్యదర్శులకు తెలిపారు కూలీలకు సకాలంలో పేమెంట్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్, ఏపీవో, టి ఏ లు, సర్పంచులు పులి వెంకన్న, చిర్ర యాకాంతం గౌడ్, మాధరి ప్రశాంత్, బొల్లికొండ చైతన్య నాగరాజు, యాసం సంధ్యా రమేష్, గుగులోతు అశోక్, పంచాయతీ కార్యదర్శులు మధు, రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు

## కాంటాలు త్వరితగతిన పూర్తి చేయాలి

### తహసిల్దార్ చందా నరేష్

నెల్లికుదురు మే6 ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వరి ధాన్యం త్వరితగతిన కాంటాలు నిర్వహించి ఇక్కడ నుండి తరలించేలా చూడాలని నిర్వాహకులకు స్థానిక తహసీల్దార్ చందా నరేష్ సూచించారు బుధవారం మండలంలోని రామన్నగూడెం లో ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడారు అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంటాల నిర్వహణ వేగవంతంగా నిర్వహించడం ద్వారా ఆరుగాలంకష్టించి పంట పండించిన రైతన్న నష్టపోకుండా చూసిన వాళ్ళం అవుతామని అన్నారు ధాన్యం కొనుగోలు కోసం రైతులు రోడ్లెక్కి ధర్నాలు చేయాల్సిన పనిలేదని మార్కెట్లో ఉన్న ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు ఈ సందర్భంగా ఆయన వెంట జిపిఓ ఉప్పలయ్య కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఉన్నారు



# వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి, కలెక్టర్ స్నేహ శబరిష్

*గంగారం మే 06 ప్రభాతవార్త*

వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు,అందించాలని,ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు,బుధవారం జిల్లా కలెక్టర్ గంగారం , మండలం లో విస్తృతంగా పర్యటించారు,గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల స్టాక్, సిబ్బంది హాజరు,రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి అందిస్తున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు,ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్, వారిగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వేసవి తీవ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియపరచాలని, ఓ ఆర్ ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలన్నారు, లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘ పెట్టి గమనిస్తూ ఉండాలని, హిట్ వే ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా చూడాలని, షెడ్యూలు ప్రకారం వైద్య సేవలను కొనసాగించాలని అన్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం కొనుగోలు చేసి వెంటవెంటనే తరలించాలని, ప్రస్తుతం అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్, చైర్స్ వైద్య సేవలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు జిల్లా లక్ష ్యం పూర్తి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్ల లో రైతులను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు, ఏదైనా అత్యవసర పరిస్థితులు ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర సంబంధిత విషయాలలో సమస్యలు ఉంటే వెంటనే 7995050789 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు,ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, తహసిల్దార్లు, బాలకిషన్, ఎంపీడీవో వైష్ణవి, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఎత్తిపోతల ద్వారా చెరువులు నింపాలి

## జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్

*గూడూరు, మే 6, ప్రభాతవార్త*

మండలంలో ప్రవహిస్తున్న పాకాల వాగు నుండి ఎత్తిపోతల ద్వారా సీతానాగారం శివారులోని భీమునిపాదం చెరువు, మగ్రిమిట్ట శివారులోని చంద్రుని చెరువులను నింపే విధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ ఇరిగేషన్‌శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన రైతులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో వారికి సాగు, తాగు నీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. మండలంలో బుధవారం పర్యటించిన ఆయన తొలుత స్థానిక తహసిల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఐబి, రెవెన్యూ, అటవీ అధికారులతో కలిసి స్వయంగా లైన్‌తండా, సీతానాగారం ప్రాంతాలతో పాటు పాకాల వాగుపై అసంపూర్తి నిర్మాణంతో నిలిచిపోయి ఉన్న పొనుగోడు కట్టును, మచ్చర్ల శివారులోని గండిచెరువును హుసేన్‌నాయక్ పరిశీలించారు. భీమునిపాదం, చంద్రుని చెరువు, గండి చెరువులు నిండేందుకు ప్రస్తుతం వరదనీరు అందుతున్న తీరును ఐబి అధికారులు మ్యాప్‌ల ద్వారా ఆయనకు వివరించారు. అదే విధంగా సీతానాగారం శివారులో ఇప్పటి వరకు పట్టాలు జారీ కాకుండా ఉన్న గిరిజన, గిరిజనేతర రైతుల భూములను కూడా ఆయన పరిశీలించారు. గూడూరు తహసిల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రధానంగా ఐబి, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖలకు సంబంధించి పలు అంశాలపై హుసేన్‌నాయక్ సమీక్ష నిర్వహించారు. మండలంలోని చెరువులు, కుంటల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టే విధంగా ఐబి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, వర్షాకాలం ప్రారంభానికల్లా ఈ పనులు పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా మండలంలోని పలు తండాల్లో ఇప్పటి వరకు తాగు నీరు వాటర్ ట్యాంకులకు ఎక్కడం లేదని గిరిజనతండాల వాసులు ఆరోపిస్తున్నారని, భగీరథ అధికారులు వెంటనే గ్రామాలను సందర్శించి తాగునీటి సరఫరా తీరుపై పరిశీలన చేపట్టి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భగీరథ నీరు వృధా కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీతానాగారం, లైన్‌తండా శివారులోని భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులు తమ పేర్లపై పట్టాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. తమకు చెందిన వ్యవసాయభూములన్నీ 2014కు ముందు రెవెన్యూ రికార్డులలో తమ పేర్లపైనే ఉండేదని, ఆ తర్వాత వాటిని పట్టా కాలం నుండి తొలిగించి కాస్తు కాలంలో చేర్చారని, దీంతో ప్రభుత్వ పరంగా అందే లబ్దిని తాము పొందలేకపోతున్నామని తెలిపారు. దీనిపై సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ కృష్ణవేణి, తహసిల్దార్ నాగభవానిలతో మాట్లాడిన హుసేన్‌నాయక్ గిరిజన రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా గూడూరు శివారులోని బొమ్మాయికుంట అభివృద్ధి పనులను మంజూరు చేయించాలని దాని ఆయకట్టు రైతులు హుసేన్‌నాయక్‌కు విజ్ఞాపనపత్రం అందజేసారు. పాకాల వాగుపై అసంపూర్తిగా ఉన్న పొనుగోడు కట్టు పునరుద్ధరణకు చర్యలు చేపట్టి గూడూరు, ఏపూరు, దామరవంచ ప్రాంతాల్లోని చెరువులకు సాగునీరు అందించే విధంగా కాలువల నిర్మాణం చేపట్టాలని మాజీ జెడ్పీటీసీ నాయిని ధర్మారెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపిడిఓ సత్యనారాయణ, ఐబి, మిషన్‌భగీరథ, అటవీశాఖ అధికారులతో పాటు మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# బొల్లెపెల్లిలో హనుమాన్ శోభాయాత్ర

*గూడూరు, మే 6, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో బుధవారం అక్కడి హనుమాన్ దీక్షా స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈమేరకు ఆంజనేయస్వామి విగ్రహంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. శ్రీరామ, ఆంజనేయ భక్తి పాటల మధ్య నృత్యాలు చేస్తూ, కాషాయ కుంకుమలు చల్లుకుంటూ భక్తి ప్రపత్తుల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు హనుమాన్ గురుస్వాములతో పాటు దీక్షా స్వాములు పాల్గొన్నారు.



# వసంతోత్సవం తో ముగిసిన మల్లూరు బహ్మోత్సవాలు.

*మంగపేట మే6, ప్రభాతవార్త.*

మంగపేట మండలంలో ని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు 10రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. 27నుండి 6వ తేది వరకు జరిగిన బ్రహ్మత్సవాల్లో చివరి రోజు బుధవారం ఉదయం 10గంటలకు వసంతోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించిన భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు అమరవాది మూరళీకృష్ణమా చార్యుల బృందం దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్‌కమిటీసభ్యులు .దేవస్థానం అర్చకులు .సిబ్బంది.భక్తులు పాల్గొన్నారు.






# యువతి ఆత్మహత్య

*గూడూరు, మే 6, ప్రభాతవార్త*

మండలంలోని వెంగంపేట శివారు పాల్యాతండాకు చెందిన పాల్యా అనూష (19) తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. అనూష నర్స్ ట్రైనింగ్ చేస్తున్న సమయంలో అదే ఆసుపత్రిలో పని చేస్తున్న భూక్య గణేష్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిందని, వివాహం విశయం మాట్లాడినపుడు అతను అధిక కట్నం ఆశించి ఇవ్వకపోతే పెళ్లి చేసుకోనని చెప్పడంతో మనస్తాపానికి గురైన అనూష మంగళవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గణేష్‌పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పంచాయతి కార్యదర్శికి ఎంఫిల్ పట్టా

*గూడూరు, మే 6, ప్రభాతవార్త*

మండలంలోని చిన్న ఎల్లాపురం గ్రామానికి చెందిన బోడ రమేష్‌నాయక్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనిర్సిటీ ఎంఫిల్ పట్టా ప్రధానం చేసేందుకు ఎంపిక చేసింది. పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రమేష్‌నాయక్ గతంలో 2023 పిహెచ్‌డి పట్టా పొందగా ఆ తర్వాత ఇటీవల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలోని ఎకానమిక్స్ విభాగంలో ఎంఫిల్ కోర్సులో చేరి 'పెర్‌ఫార్మెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ట్రైకార్ ఆన్ ఎస్టీ పాపులేషన్–ఎ కేస్ స్టడీ ఆఫ్ మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించగా దానిని ఆమోదించిన యూనివర్సిటీ తనకు ఎంఫిల్ పట్టా ప్రధానం చేసేందుకు ఎంపిక చేసిందని రమేష్‌నాయక్ తెలిపారు.



# ఆసుపత్రిలో నర్సులకు సన్మానం

*గూడూరు, మే 6, ప్రభాతవార్త*

జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో గూడూరు సిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న నర్సులను



బుధవారం శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య మాట్లాడుతూ వైద్యులు, నర్సులు రోగుల ప్రాణాలను కాపాడే దేవుళ్లన్నారు. రోగులకు సేవలందించడంలో నర్సుల పాత్ర గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి చిరంజీవి, అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ల వెంకన్న, సంజీవ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్

*గూడూరు, మే 6, ప్రభాతవార్త*

గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేసిన ఇందిరమ్మ ఇల్లును సర్పంచ్ వాంకుడోతు సునితాకొమ్మాలునాయక్ బుధవారం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. రాచర్ల భవానికి మంజూరైన ఈ ఇందిరమ్మ ఇల్లును ఇటీవల పూర్తి చేయగా బుధవారం గృహప్రవేశ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి, వార్డు సభ్యులు యాకాంబ్రం, కుమార్, శిరీష, కాంగ్రెస్ మైనారిటీసెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్, షాజాన్, లబ్దిదారు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్

**మే 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

రైతు సంగ్రామ సభకు హనుమకొండ విచ్చేసిన కల్వకుంట్ల తారక రామారావు భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని రైతులకు మంచి జరగాలని కోరుకున్నారు. వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సమితి (టి.ఆర్.ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కె.టిఆర్) సందర్శించారు. కె.టి.ఆర్ వెంట మాజీ మంత్రులు ఎర్రబెల్లి



దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎం.పి శ్రీ వద్దిరాజు రవిచంద్ర, ఎం.ఎల్.ఏలు శ్రీ దాస్యం వినయభాస్కర్, తాటికొండ రాజయ్య, వొడితల సతీష్, మాలోతు కవిత తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ కె.టి. ఆర్ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలు, వేదస్వస్తితో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కె.టి.ఆర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం పజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# ధాన్యం కొనుగోలులో ఆలస్యం వద్దు

**లక్ష్మారెడ్డిపల్లి, మోరంచపల్లి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

**నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే వెంటనే ధాన్యం సేకరణ..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం**

**గణపురం, మే 6, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్



రాహుల్ శర్మ గణపురం మండలం లక్ష్మరెడ్డిపల్లి, భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నాణ్యతను మాయిశ్చర్ మీటర్ ద్వారా పరీక్షి ంచారు. ధాన్యంలో మాయిశ్చర్ శాతం ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే ఆలస్యం జరుగకుండా కొనుగోలు చేసి వెంటనే కేటాయించిన ధాన్యం మిల్లలకు రవాణా చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యం ఎప్పుడు తీసుకొచ్చారో, మాయిశ్చర్ శాతం ఎంత ఉందో వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేసి, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ పనులు వేగంగా నిర్వహించాలని తెలిపారు. ధాన్యం రవాణాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కౌలు రైతులకు సంబంధిత వ్యవసాయ అధికారులు ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాల వినియోగంలో నైపుణ్యం తప్పనిసరి

**జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**అమ్మవారిపేట ఫైరింగ్ రేంజ్‌లో పోలీసుల వార్షిక మొబిలైజేషన్ శిక్షణ...**

**క్షేత్రస్థాయిలో ఆయుధాల పనితీరును పరిశీలించిన ఎస్పీ**

**పాల్గొన్న డిఎస్పీలు, సీఐలు మరియు ఎస్‌హెచ్ఓలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పోలీసు అధికారులు, సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో వేగంగా, సమర్థవంతంగా స్పందించాలంటే ఆయుధాల వినియోగంపై పూర్తిస్థాయి నైపుణ్యం కలిగి ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. వార్షిక మొబిలైజేషన్ శిక్షణలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లా అమ్మవారిపేటలోని ఫైరింగ్ రేంజ్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు అధికారులకు ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ, అధికారుల ఫైరింగ్ విన్యాసాలను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయనే స్వయంగా వివిధ రకాల అత్యాధునిక ఆయుధాలను చేతబూని లక్ష్యం వైపు తూటాలు పేల్చి తన గురిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తత,



క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. నిరంతర శిక్షణ ద్వారానే పోలీసుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. ఆయుధాలను ధరించేటప్పుడు, వినియోగించేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు. ఫైరింగ్ గ్రౌండ్‌లో పాటించాల్సిన నియమ నిబంధనల గురించి క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలని ఎస్‌హెచ్ఓలను ఆదేశించారు. అధికారులు తమ ఆయుధ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉత్సాహంగా ఈ శిక్షణలో భాగస్వాములయ్యారు. ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణతో పాటు జిల్లాలోని వివిధ మండలాల సీఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయస్వామి శోభయాత్రకు అండగా అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి

**గీసుగొండ ప్రభాతవార్త.**

గీసుగొండ మండలంలోని మనుగొండ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి శోభయాత్రకు అవసరమైన రథం కోసం అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి రూ.35,000/ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయాన్ని అల్లం మర్రెడ్డి గారి చేతుల మీదుగా హనుమాన్ స్వాములకు అందించారు... స్వాముల బృందం అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో మనుగొండ సర్పంచ్ పేర్ల శ్రవణ్, తుప్పరి వికాస్, కంబాల అశోక్, కందుకూరి కిరణ్, బోయ అశోక్, మూగల రాజు, బోయ క్రాంతి, కునమల్ల అఖిల్, ఒదెల ప్రశాంత్, మూగల రణదీప్, గిరి శెట్టి కార్తీక్, తడుగుల చందు, కంబాల సన్నీ, పోలబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు

## మల్టీ లెవెల్ సైంటిఫిక్ పార్కింగ్‌కు శంకుస్థాపన

**మంత్రి పొన్నం ప్రభాకర్**

హన్మకొండ బ్యూరో .6 మే (ప్రభాత వార్త)



రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ బుధవారం హనుమకొండలోని అశోక్ టాకీస్ ఎదురుగా మునిసిపల్ స్థలంలో రూ.15 కోట్ల వ్యయంతో మున్సిపల్ ఎస్పీవీ నిధులతో నిర్మించనున్న మల్టీ లెవెల్ సైంటిఫిక్ పార్కింగ్‌కు శంకుస్థాపన చేశారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాలుగు అంతస్తులతో నిర్మించనున్న ఈ ఆధునిక పార్కింగ్‌లో ఒకేసారి సుమారు 100 కార్లు, 100 ద్విచక్ర వాహనాలను పార్క్ చేసే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. నగర ట్రాఫిక్ సమస్యకు ఇది శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి హనుమకొండ ఆర్టీసీ బస్ స్టేషన్‌ను సందర్శించి, అక్కడి సదుపాయాలను పరిశీలించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బైరి లక్ష్మీ ౹్ర, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భాను కిరణ్ , బల్దియా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**పెండింగ్ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయండి**

**అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవో లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగం పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. కొన్ని చోట్ల లబ్ధిదారులు మంజూరు పత్రాలు అందుకుని ఇంటి నిర్మాణాలకు పునాది వేసిన వారికి అవగాహన కల్పించి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ లో సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పైలెట్ గ్రామాలలో పూర్తి స్థాయిలో నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. కాంట్రాక్టర్ ద్వారా నిర్మాణం అవుతున్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పంచాయతీ సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షి ంచాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ౹్ర, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, హౌసింగ్ ఏ.ఈ శ్రీకాంత్, అన్ని మండలాల ఎంపీడీవో లు, హౌసింగ్ ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.



# స్వగ్రామానికి చేరిన మృతదేహం:

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఫక్రుద్దీన్ అనే వ్యక్తి జీవనోపాధి నిమిత్తం మస్కట్ వెళ్లగా అక్కడ ఐదు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు, దీంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు, కాగా ఫక్రుద్దీన్ మృతదేహం బుధవారం స్వగ్రామం రామన్నపేటకు చేరుకుంది, ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ఫక్రుద్దీన్ ఇంటికి వెళ్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,

## నూక పల్లిలో కొలువుతీరిన పాత పాలక మండలి



మల్యాల/ ప్రభాతవార్త

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సింగల్ విండోలలో పాతక పాలకవర్గాలే కొనసాగించాలని ఆదేశాలు రావడంతో మల్యాల మండలం నూకపల్లి సింగిల్ విండో పాలకవర్గం బుధవారం మళ్లీ బాధ్యతలను చేపట్టింది, ఈ మేరకు సహకార అధికారులు బాధ్యతలను అప్పగించారు, చైర్మన్ గా బోయినపల్లి మధుసూదన్ రావు తో పాటు పాలకవర్గ మండలి సభ్యులు తమ బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా మద్దతుల సర్పంచ్ సంకుర్తి తిరుపతి ఉప సర్పంచ్ రాజు పాలక మండలిని అభినందించారు,

## రైతు సంక్షేమానికి పాటు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మల్యాల/ ప్రభాతవార్త

రాష్టం లో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని



మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,వ్యవసాయ రంగంలో పంటల మార్పిడి, అధిక లాభాలు వచ్చే ఆధునిక పంటల సాగు, ఉత్పత్తులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు తాము అందిస్తున్న సేవలను వివరించారు, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, సహకార బ్యాంక్ అధికారి మార్కండేయ, వెటర్నరీ డాక్టర్ రాజకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాణి, అధికారులు పాల్గొన్నారు

## రూ,8 లక్షల ఎల్ఓసి అందజేత

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మోత్కు మహేష్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతుండగా అతనికి ఖరీదైన వైద్యానికి గాను స్థానిక నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లారు, స్పందించిన ఎమ్మెల్యే మహేష్ కు మెరుగైన చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పటల్ లో వైద్యానికి గాను రూ 8 లక్షల ఎల్ఓసి ని ఎమ్మెల్యే సత్యం బుధవారం బాధితునీ కుటుంబ సభ్యులకు అందచేశారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కొడకండ్ల, మే 6 ప్రభాతవార్త :

విద్యుత్‌షాక్‌తో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన కొడకండ్ల మండలంలోని చెరువుముందు తండా గ్రామంలో నెలకొంది. సంఘటనకు సంబంధించిన మృతుడు తండ్రి బానోతు సోమన్న పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మంగళవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మంలం జయరాంతండాకు చెందిన బానోతు వెంకన్న (24) కొడకండ్ల మంలకేంద్రంలోని చెరువుముందు తండా గ్రామంలో కరెంటు పనిచేసేందుకుగాను తండాకు చెందిన భూక్యప్రవీణ్, బానోతు సునీల్ తో కలిసి జీబీ తండాకు చెందిన గుగులోతు ప్రవీణ్‌కు చెందిన కరెంటు పని నిమిత్తం సీఎం తండాకు వెళ్లాడన్నారు. ఐతే అదేరోజు మధ్యాహ్నసమయంలో సీఎం తండాకుచెందిన ధరావత్ శంకర్ చెరువుముందు తండాకు చెందిన ఓ వ్యక్తి ఇంటిముందు కరెంటు స్తంభం షిఫ్టింగ్ పనిచేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా కరెంటు వైరు తగిలి విద్యుత్‌షాక్‌తో బానోతు వెంకన్న అక్కడికక్కడే దుర్మరణం చెందాడని పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తన కుమారుడి మరణానికి సంబంధించి ఘటనపై సరైన చట్టరిత్య చర్యలు తీసుకోని తగు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సైబర్ నేరస్తుల మోసాల బారిన పడొద్దు



నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:

అత్యాశకు పోయి సైబర్ నేరస్తుల మోసాల బారిన పడవద్దనిఅని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. అక్రమ కార్యక్రమాలపై 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు. నేరాల నివారణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలి అని సీఐ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాలలో భాగంగా బుధవారం రాత్రి చాకిరాల గ్రామంలో సామాజిక అంశాల పట్ల నేరాల నిర్మూలన పై ప్రజల భాగస్వామ్య అవసరం గురించి అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 100కు తెలియజేయాలని సూచించారు. ప్రజల రక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. మహిళల ,బాలల వేధింపులకు సంబంధించి 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. పండుగల నేపథ్యంలో ప్రజలంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. అక్రమ రవాణాకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్స్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన బాపు రెడ్డి

కథలాపూర్ ప్రభాతవార్త,



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన పిఏసిఎస్ చైర్మన్ ల పదవీ కాలాన్ని కొనసాగించాలని కోర్టు ద్వారా తీర్పు వెలువడిన అనంతరం బుధవారం కథలాపూర్ మండల భూషన్ రావు పెట్ పాక్స్ సొసైటీ చైర్మన్ పదవి బాధ్యతల ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్, భూషన్ రావు పెట్ పిఏసిఎస్ చైర్మన్ లోక బాపు రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మి గంగారెడ్డి,గుండారపు గంగాధర్, ఆకుల నర్సయ్య, క్యాతం అనంత రెడ్డి, తిపిరెడ్డి శ్రీకాంత్, లోక రాజ రెడ్డి, గడ్డం దులూర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, పురుకుటపు గంగారెడ్డి,సూరనేని వినోద్ రావు, పాక్స్ సీఈఓ సంజీవ్,రాగుట్ల విజయ్ తదితరులు ఉన్నారు.



# ఇలా ఐతే ఎలా..!

## - మొరాయించిన పోలీస్ జీప్.. నెట్టుకుంటూ తీసుకెళ్లిన సిబ్బంది

జనగామ, మే 6 ప్రభాతవార్త :




జనగామ పోలీస్ వాహనం ఒక్కసారిగా మొరాయించడంతో సిబ్బందే దానిని నెట్టుకుంటూ తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించాల్సిన పోలీస్‌శాఖ వాహనాలే ఇలా స్టార్ట్‌కాక ఆగిపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. దీంతో కొందరు సిబ్బంది కలిసి వాహనాన్ని తోసుకుంటూ ముందుకు తీసుకెళ్లిన దృశ్యం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పాత వాహనాలు, సరైన నిర్వహణలోపం కారణంగానే తరచూ ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని సమాచారం. ఇలా ఐతే ఎలా... ప్రజలకు భరోసా కల్పించాల్సిన పోలీస్‌శాఖకు ఆధునిక వాహనాలు, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

--------------------------------

13.

తడిసిన ధాన్యం మిల్లులకు తరలింపు

– సివిల్‌సప్లయ్ డీఎం హతీరామ్

జనగామ టౌన్, మే 6 ప్రభాతవార్త :

అకాల వర్షంవల్ల బుధవారం తడిసిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశాల మేరకు మిల్లులకి తరలించినట్లు సివిల్ సప్లై డిఎం హతిరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జనగామ మండలం చీటకోడూరు, గానుగపహాడ్, బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట, నారాయణపూర్, లింగంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన దాదాపు 1605 క్వింటాళ్ళ ధాన్యంను బాయిలర్ మిల్లులకు తరలించినట్లు డిఎం పేర్కొన్నారు.రైతులు ఎవరు ఆందోళనకి గురి కావద్దని సూచించారు.అకాల వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కానీ కొందరు అవాస్తవలను ప్రచారం చేస్తూ రైతులకు భయాందోళనలను కలిగిస్తున్నరన్నారు.ఎక్కడలేని విధంగా జిల్లా కలెక్టర్ మూడేంచల టోకెన్ పద్ధతిని అమలు చేస్తూ ప్రతీకేంద్రానికి ప్రత్యేకంగా ట్రక్‌ని కేటాయించి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరిగేల వ్యవసాయ, సివిల్ సప్లై, మార్కెటింగ్, రవాణశాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించిన కమ్యూనిస్టులు



దేవరుప్పుల, మే 6 ప్రభాతవార్త :

సివిల్‌సప్లై అధికారులు కాంట్రాక్టర్‌తో లాలూచీ పడుతూ ధాన్యం ఎగుమతుల విషయంలో జాప్యం వహిస్తున్నారని కమ్యూనిస్టులు మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని దేవరుప్పుల, కామారెడ్డి గూడెంతోపాటు పలుగ్రామాల్లో పిఏసిఎస్ ఐకెపి ధాన్యంకొనుగోలు కేంద్రాలను సిపిఐ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న మాట్లాడుతూ దేవరుప్పుల మండలవ్యాప్తంగా ధాన్యంకొనుగోలు కేంద్రాలకు లారీల కొరతపై జిల్లావ్యాప్తంగా రైతుల ఎక్కడికక్కడ రహదారులు దిగ్బంధనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. లారీ కాంట్రాక్టర్‌తో లాలూచీ పడుతున్న సివిల్ సప్లై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి సొప్పరి సోమయ్య, జిల్లా నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, నాయకులు బెజగం చంద్రయ్య, రైతులు బాష్పాక రాములు, వంగూరు వెంకన్న, ఎండి అబ్బాస్, ఐలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

### ప్రమాణ స్వీకారానికి హాజరైన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి టౌన్, మే 06, ప్రభాతవార్త:**

భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కో ఆప్షన్ ఎన్నికల్లో జనరల్ కేటగిరీ కోఆప్షన్ సభ్యుడిగా సజ్జనపు స్వామి, మహిళా కేటగిరీలో చల్లా రేణుక, మైనారిటీ జనరల్ కేటగిరీలో ఎం.డి అబ్దుల్ హఫీజ్, మైనారిటీ మహిళా కేటగిరీలో ఎం.డి మిన్హాజ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రజలకు అంకితభావంతో, నిబద్ధతతో పని చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్, డీసీసీ ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## లాడ్జి యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించిన

### భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు

**భూపాలపల్లి టౌన్, మే 06, ప్రభాతవార్త:**



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని లాడ్జ్ యజమానులకు భద్రతా పరమైన సూచనలు అందించేందుకు బుధవారం భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు కౌన్సెలింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణ భద్రత మరియు ప్రజల రక్షణ దృష్ట్యా ప్రతి లాడ్జ యజమాని కచ్చితంగా కస్టమర్ల పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. రూమ్ ఇవ్వడానికి ముందు వారి పేరు, చిరునామా, ఆధార్ కార్డు వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రం, సెల్ ఫోన్ నెంబర్ నమోదు చేయడంతో పాటు వారు ఏ పని నిమిత్తం వచ్చారో కూడా తెలుసుకోవాలని తెలిపారు.ప్రతి లాడ్జ్‌లో సరిపడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి సక్రమంగా పనిచేసేలా చూడాలని, రిజిస్టర్ మరియు సీసీ కెమెరా ఫుటేజ్‌ను అవసరమైనప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లాడ్జ్‌లో దిగినట్లయితే లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని హెచ్చరించారు. విదేశీయులు లాడ్జ్‌లో దిగిన పక్షంలో సంబంధిత నియమాల ప్రకారం వారి వివరాలను నమోదు చేసి పోలీసులకు తెలియజేయాలని, ఒకే ఐడీపై ఎక్కువ మందికి రూమ్ ఇవ్వకుండా ప్రతి వ్యక్తి వివరాలు వేరువేరుగా నమోదు చేయాలని సూచించారు. లాడ్జ్‌లో ఎటువంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా యజమానులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నియమాలను పాటించని యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ ప్రెస్ మీట్‌లో భూపాలపల్లి పట్టణ సీఐ డి. నరేష్ కుమార్ , ఎస్సై సాంబమూర్తి పాల్గొన్నారు.

## కుల సంఘంల జేపీసీ మీటింగ్ విజయవంతం చేయండి

**కాటారం, మే 6, ప్రభాతవార్త**



ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం ముందు ఉంచడానికి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో జెఎసి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజ సంఘల నాయకులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, పీక కిరణ్, రామగిరి రాజు, సడవలిరావు బుధవారం కాటారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ ఆవరణలో సమావేశం నిర్వహించి తెలిపారు. నేడు గురువారం కాటారంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ కుల సంఘంల జే ఏ సి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో దీర్ఘకాలిక సమస్యలను పరిస్కారం అయ్యేవిదంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో ప్రజలపై దాడులు, కుల వివక్షి త,పోలీసుల అక్రమ కేసులు, కాంట్రాక్టర్లు భవన నిర్మాణం, రోడ్ల నిర్మాణంలో ఆలసత్యం నిర్వహిస్తున్నారని దీనితో ప్రజలకు ఆటంకంతో పాటు అభివృద్ధిలో ఆలసత్వం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. కాటారం లో ఏర్పాటు చేసే జేఏసీ నిర్మాణంలో జిల్లాలో ఉన్న అన్ని కుల సంఘాలు కలిసిరావాలని కోరారు.

# అట్టహాసంగా చివరి కౌన్సిల్ సమావేశం

### రూ. 76.56 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

### మేయర్ అధ్యక్షతన చివరి సర్వసభ్య సమావేశం

### పాల్గొన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజ్

**వరంగల్ సిటి మే6 ప్రభాతవార్త**

వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ 20 అంశాలకు 76.56 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. ఇట్టి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయన రాజేందర్రెడ్డి,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,హన్మకొండ కలెక్టర్ ఇంచార్జి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.కౌన్సిల్ ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వరంగల్ నగరాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించామని తెలిపారు. పార్టీలకు అతీతంగా పాలకవర్గం సమష్టిగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టిందని అన్నారు.వరంగల్ ప్రజల దశాబ్దాల కళ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు పునాది వేయడం కీలకం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




సహకారంతో నగరానికి భారీగా నిధులు మంజూరై అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో రూ.3331 కోట్ల వ్యయంతో వేలాది అభివృద్ధి పనులు చేపట్టగా,వాటిలో చాలా పూర్తయ్యాయని తెలిపారు.స్మార్ట్ సిటీ పథకం ద్వారా ఆధునిక మౌలిక వసతులు,స్మార్ట్ రోడ్లు,జంక్షన్లు,చెరువుల సుందరీకరణ వంటి పనులు నగరానికి కొత్త రూపును తెచ్చాయని చెప్పారు.తాగునీటి సమస్యపై,పారిశుద్ధ్య రంగంలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని వెల్లడించారు.వరదల సమయంలో ప్రజలకు అండగా నిలిచి సహాయ కార్యక్రమాలు చేపట్టామని,భవిష్యత్తులో ముంపు నివారణ కోసం నాలాల అభివృద్ధి, విస్తరణకు ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు.రూ.100 కోట్ల ఎస్పీవీ నిధులతో రోడ్లు, డ్రైన్లు,బ్రిడ్జులు,చెరువుల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రూ.25 కోట్ల స్పెషల్ ఫండ్, రూ.550 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో వరద నివారణ చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఖిలా వరంగల్ ఔటర్ మోటు అభివృద్ధి ద్వారా వరద ముప్పు తగ్గించనున్నామని వెల్లడించారు.నగరాన్ని దేశ స్థాయిలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత కలిగిన వరంగల్ నగరాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని,ఇందుకు అవసరమైన నిధులు కూడా మంజూరయ్యాయని స్పష్టం చేశారు. నగరాభివృద్ధిలో భాగంగా ఎయిర్‌పోర్ట్,కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు.వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు.కేంద్రం నుంచి రావాల్సిన హక్కుల నిధుల సాధనపై నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ తరువాత వరంగల్ నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం



కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. నగరానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశుద్ధం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పదవులు శాశ్వతం కావని, ప్రజల సేవే నిజమైన లక్ష ్యమని అన్నారు.ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుండాలని పేర్కొన్నారు.వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,నగరంలోని ప్రతి ప్రాంతంలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు కచ్చితంగా పర్యవేక్షి ంచాలని సూచించారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూగ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధి విషయంలో మనందరం సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని,నగరానికి సంబంధించిన ప్రతి సమస్యను ప్రాధాన్యతతో తీసుకుని,వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు కట్టుబడి పనిచేయాలని అన్నారు.ముఖ్యంగా పారిశుద్ధం, తాగునీటి సరఫరా,డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి కీలక ప్రాజెక్టులు సమయానికి పూర్తయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయనున్నట్లు అన్నారు.ప్రతి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై అధికారులు పర్యవేక్షణ పెంచి,ప్రజలకు తక్షణ సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్,అదనపు కమిషనర్ చంద్రశేఖర్ , బల్దియా అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై సిపి ఫిర్యాదు

**ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు**

**హనుమకొండ బ్యూరో : మే 6. ప్రభాత వార్త**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు కేఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అయూబ్ కలిసి కేటీఆర్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు హంటర్ రోడ్డులో నిర్వహించిన సభలో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతారాహిత్యంగా, అసభ్యకరంగా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేస్తూ, చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు



సంబంధించిన అన్ని సెక్షన్ల కింద వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో విద్వేషం రేకెత్తించేలా, వ్యక్తిగత పరువు నష్టం కలిగించేలా చేసిన ఈ వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీని కోరారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా నిరోధించేందుకు చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని కోరారు

## మతిస్థిమితం లేని యువతి ఆచూకీ తెలపండి

**హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్**

**మే 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



నాగవరం మేఘన తండ్రి: రమేష్, వయస్సు: 25 సంవత్సరములు, కులం: పద్మశాలి, వృత్తి: ప్రైవేట్ ఎంప్లాయ్, బీ.వ్ని. 34495, సుధ నగర్, హన్మకొండ అను వ్యక్తి మతిస్థిమితం సరిగా లేక తేదీ 03052026 రోజున మధ్యానం 03.00 గంటల సమయం లో తన ఇంటి నుండి ఎటో వెళ్లిపోయినది అని హనుమకొండ సి మచ్చ శివకుమార్ అన్నారు. కాబట్టి ఇట్టి వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసినచో క్రింద తెలిపిన ఫోన్ నంబర్ లకు సమాచారం తెలపాలని అన్నారు. పోలీస్ స్టేషన్ హన్మకొండ: 8712585002. । హన్మకొండ : 8712585083. ది। హన్మకొండ : 8712585113.

# వరంగల్ 2 డిపోలో కార్మికులకు మజ్జిగ పంపిణీ



**ఎండాకాలం ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోండి వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం రవిచందర్**

**మే 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:బుధవారం వరంగల్ 2 డిపోలో కార్మికులకు డిపో మేనేజర్ ఎం. రవిచందర్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం ఆర్నోగ్య పై శ్రద్ధ తీసుకొని విధులు నిర్వహించాలని అన్నారు. ఇది పిక్ సీజన్ అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం సిద్ధ తీసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి ఒక్క డ్రైవర్, కండక్టర్ డ్యూటీ లో ఉన్నప్పుడు తమ వద్ద మంచినీరు ఎక్కువ ఉంచుకోవాలని, ఏవైనా వాడే మెడిసిన్స్ ఉంటే తమ వద్ద మెడికల్ కిట్టు ఉంచుకోవాలని టైం ప్రకారం మందులు వాడాలని అన్నారు. విధుల్లో ఉన్నప్పుడు తలకి, చెవులకి వడగాలి పోకుండా చిన్న టవల్ చుట్టుకోవాలని అన్నారు. మే జూన్ నెలాఖరు వరకు ప్రతి ఒక్క కార్మికుడు ఎక్కువగా లీవులు పెట్టకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించి ఆర్టీసీకి ఆదాయం తీసుకురావాలని, ముఖ్యంగా మహాలక్ష్మిన పథకాన్ని చిత్త శుద్ధితో అమలు చేయాలని, ప్రతి ఒక్క మహిళను బస్సులో ఎక్కించుకొని అధిక ఆదాయం తీసుకోవడానికి కృషి చేసి డిపో అభివృద్ధికి, ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. త్వరలోనే అందరికీ మంచి రోజులు వస్తున్నాయని, పిఆర్సి అమలై అందరూ మంచి జీతాలతో మెరుగైన జీవితం గడపాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం రవిచంద్రతోపాటు ఆఫీస్ సూపరెన్టెంట్ సురేష్, టిఐ 3 ఎం ఆర్ .సి రెడ్డి, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ డి ఎల్ రెడ్డి, సెక్యూరిటీ కానిస్టేబుల్ సాహిదా బేగం ఏడీసీలు డ్రైవర్లు కండక్టర్లు గ్యారేజ్ సిబ్బంది, జేబీఎస్ డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు

## గడ్డి బేలర్ యంత్రంలో పడి వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి: మే 06( ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్ గ్రామంలో బుధవారం విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రచ్చ సంపత్ (48), తండ్రి లక్ష్మయ్య, గడ్డి కట్టలు కట్టే బేలర్ యంత్రంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు యంత్రంలో పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ముల్కనూర్ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు సాయి కుమార్, కుమార్తె జ్యోతి ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు.

# పశువుల అక్రమ రవాణా లారీని పట్టుకున్న పోలీసులు

## 45 ఆవుదూడలను లారీ లో తరలింపు

వెలిశాల చెకపోస్ట్ వద్ద తనిఖీ, పట్టుబడిన లారీ

**తిరుమలగిరి మే 6 ప్రభాతవార్త.**

అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 7 అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ చెక్ పోస్ట్ ల వద్ద పోలీసులు నిరంతరంగా తనిఖీలు చేస్తున్నామని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపినారు. దీనిలో భాగంగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిది వెలిశాల గ్రామం వద్ద సూర్యాపేట జిల్లా, మహబూబాబాద్ జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ నందు తనిఖీలు నిర్వహిస్తుండగా చెక్ పోస్ట్ పోలీసులు రాజమండ్రి నుండి వస్తున్న లారీలో 45 కోడేదూడలను గుర్తించడం జరిగినది అన్నారు. అక్రమ రవాణాకు గురైన దూడలను స్వాధీనం చేసుకొని అక్రమ రవాణాకు



పాల్పడుతున్న వ్యక్తులపై తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు . అక్రమ రవాణా వెనుక ఎలాంటి వ్యక్తులు ఉన్న ఎవరిని వదిలిపెట్టమని పోలీసులు హెచ్చరించారు. ఈ తనిఖీలో స్థానిక ఎస్సై గుత్తా వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు

## విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి

**అడ్డగూడూరు, మే6 (ప్రభాత వార్త):**



అడ్డగూడూరు మండలం చిన్నపాడిశాల గ్రామానికి చెందిన రైతు లొడగ్గి మల్లయ్యకు చెందిన కాడెద్దు విద్యుత్ షాక్‌కు గురై బుధవారం మృతి చెందింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతిరోజులాగే పశువులను మేత మేపించి తన పశువుల పాకలో కట్టి ఇంటికి వెళ్లాడు. అయితే మరుసటి రోజు ఉదయం వెళ్లి చూడగా కాడెద్దు తాడు తెంపుకొని సమీపంలోని తన వ్యవసాయ బావి పరిసరాలకు వెళ్లింది. అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మేత మేస్తున్న సమయంలో అనుకోకుండా విద్యుత్ వైర్లకు తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన కాడెద్దు విలువ సుమారు రూ. 80వేల వరకు ఉంటుందని, ఈ ఘటనతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని రైతు మల్లయ్య వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన పరిహారం అందించాలని ఆయన కోరారు

# సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్.

**సూర్యాపేట, మే 6 (ప్రభాతవార్త):**

దేశవ్యాప్తంగా మే 4 నుండి మే 10 వరకు నిర్వహిస్తున్న ఫైర్ సేఫ్టీ వీక్ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో 10వ ఎన్‌డీఆర్‌ఎఫ్ (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌లో ఆసుపత్రి ఆరోగ్య సంరక్షణ సిబ్బంది చురుకుగా పాల్గొని, అగ్ని ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన రక్షణ చర్యలను ప్రదర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను సురక్షితంగా తరలించడం, అగ్ని నియంత్రణ పద్ధతులు, అప్రమత్తత చర్యలపై అవగాహన పెంపొందించుకున్నారు. ఇలాంటి మాక్ డ్రిల్స్ సిబ్బందిని అత్యవసర పరిస్థితులకు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని, రోగుల భద్రతను మరింత బలోపేతం చేయడంలో సహాయపడతాయని అధికారులు తెలిపారు. అలాగే, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించే విధంగా సంస్థ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 10వ బెటాలియన్ ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ పింటు నంది, ఆసుపత్రి పరిపాలకులు డాక్టర్ మనీషా, ఆర్‌ఎంఓ డాక్టర్ ఉపేందర్, డాక్టర్ శ్రీకాంత్ భట్ పాల్గొన్నారు

